విశాలాంధ్ర
ప్రకాశం
బాపట్ల
ఆదివారం 31 ఆగస్టు 2025   8 పేజీలు

వృత్తి నైపుణ్యాన్ని పెంచుకోవాలి

- వాస్తవిక-కచ్చితత్వంతో కూడిన జర్నలిజం
- నూతన పోకడలపై అవగాహన చేసుకోవాలి
- కొత్త టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి
- జర్నలిస్టుల శిక్షణ తరగతుల్లో వక్తల వెల్లడి

విశాలాంధ్ర-మార్కాపురం : పాత్రికేయులు వృత్తి నైపుణ్యాన్ని పెంచుకోవాలని వారు రాసే కథనాలు సమాజానికి ప్రయోజకరంగా ఉండాలే తప్ప హానికరంగా ఉండకూడదని జిల్లా ఎస్పి ఏఆర్ దామోదర్, సీఆర్ మీడియా అకాడమి చైర్మన్ ఆలపాటి సురేష్, ఏపీయూడబ్ల్యుజే రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు పేర్కొన్నారు. శని వారం మార్కాపురంలోని సౌజన్య ఫంక్షన్ హాల్‌లో ఆంధ్రప్రదేశ్ సీ.ఆర్.మీడియా అకాడమీ ఆధ్వ ర్యంలో ఏపీయూడబ్ల్యుజే సహకారంతో రెండు రోజుల పాటు నిర్వహించనున్న శిక్షణ జర్నలిస్టుల పునశ్చరణ తరగతులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి, యర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి ఎరిక్షన్ బాబు, బీజేపీ రాష్ట్ర నాయకులు రామ చంద్రారెడ్డి, ఐజేయూ జాతీయ కార్యదర్శి డి సోంసుందర్, ఏపీయూడబ్ల్యుజే రాష్ట్ర కార్యదర్శి ఎ సురేష్, ఏపీయూడబ్ల్యుజె జిల్లా అధ్యక్ష, కార్య దర్శులు ఎన్‌వి రమణ, డి కనకయ్య, ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు బి వెంకట రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.ఆర్. మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ మాట్లాడుతూ అకాడమీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఇది రెండవ శిక్షణా తరగతుల కార్యక్రమం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పాత్రికేయ వృత్తి స్థాయి పెంచాలన్న లక్ష్యంతో ముందుకు వెళుతోందన్నారు. అకాడమీ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పాత్రికే యులకు శిక్షణా తరగతులు నిర్వహించడం జరు గుతుందన్నారు. ఏ రంగంలోనైనా ప్రతి ఒక్కరికీ శిక్షణ అవసరమన్నారు. వాస్తవిక విషయాలు, కచ్చితత్వంతో కూడిన జర్నలిజంకు పాత్రికేయులు కట్టుబడివుండాలన్నారు. ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్ మాట్లాడుతూ పోలీసు, ప్రెస్ మధ్య మంచి సంబంధాలు ఉండాలన్నారు. సమాజంలో వస్తున్న నూతన పోకడలను అవగాహన చేసుకుని పాత్రికేయులు వార్తలు అందించాలన్నారు. అందు బాటులోకి వచ్చిన కృత్రిమ మేథను సమర్ధంగా వినియోగించుకోవాలన్నారు. ఏపీయూడబ్ల్యుజే రాష్ట్ర అధ్యక్షులు ఐవీ సుబ్బారావు మాట్లాడుతూ సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా జర్నలిజంలో వస్తున్న మార్పులపై అవగాహన పెంచుకోవాలన్నారు. అందుకే ఆంధ్రప్రదేశ్ సీఆర్ మీడియా అకాడమి మరియు ఏపీయూడబ్ల్యుజే సహకారంతో రాష్ట్ర వ్యాప్తంగా శిక్షణ తరగతులు ఏర్పాటు చేస్తున్నట్లు ఈ నెల 2,3 తేదీల్లో తెనాలిలో క్లాసులు నిర్వహించామని, ఇప్పుడు మార్కాపురంలో జరుగుతున్నాయని అన్నారు. ఈ క్లాసులను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించేందుకు సీఆర్ ప్రెస్ అకాడమి నిర్ణయం తీసుకుందని అన్నారు. వృత్తి పరంగా నిత్య విద్యార్థిగా జర్నలిస్టులు ఉండాలని, మనం రాసే వార్త మంచి చేయకపోయినా ఫర్వాలేదు కాని చెడు చేయకూడదని తెలిపారు. మనం రాసే వార్త సమాజంలో పలు మిగతా 2 లో ...

పోలీస్ ఉద్యోగుల కుటుంబాలకు అండగా ఉంటాం : ఎస్పీ తుషార్ డూడి

విశాలాంధ్ర - బాపట్ల : పోలీస్ ఉద్యోగుల కుటుంబాలకు అండగా ఉంటూ వారి సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు.శనివారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ వెల్ఫేర్ డే కార్యక్రమాన్ని ఎస్పీ స్వయంగా నిర్వహించారు.పోలీస్ సంక్షేమంలో భాగంగా బాపట్ల జిల్లా పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తూ వివిధ కారణాలతో మరణించిన పోలీస్ ఉద్యోగుల కుటుంబ సభ్యులతో పాటు,పోలీస్ శాఖలో విధులు నిర్వర్తించి ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ ఉద్యోగులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు.ఈ సందర్భంగా వారి వ్యక్తిగత సమస్యలు,ప్రభుత్వం నుండి రావలసిన బకాయిలు,ఇతర రాయితీల గురించి సమీక్షించారు.ఎస్పీ ప్రత్యేకంగా ప్రతి ఒక్కరితో మాట్లాడి,వారికి ప్రభుత్వం నుండి రావలసిన భద్రతా నిధులు,జీపీఎఫ్,ఎపిజీఎల్ఐ,గ్రూప్ ఇన్సూరెన్స్ స్కీమ్,లీవ్ ఎన్ క్యాష్‌మెంట్ నగదు వంటి పలు రాయితీలు సకాలంలో అందాయా లేదా అన్నది అడిగి తెలుసుకున్నారు.కారుణ్య నియామక ప్రక్రియ,ఇంకా ప్రభుత్వం నుండి బకాయి ఉన్న అంశాల ప్రస్తుత స్థితిగతులను తెలుసుకొని,వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు కార్యాలయ సిబ్బందిని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఉద్యోగ విరమణ చేసిన పోలీస్ ఉద్యోగులకు,సర్వీసులో ఉండి మృతి మిగతా 2 లో ...

విద్యాభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

7లో

తప్పిన భారీ ప్రమాదం

-క్వారీలో విరిగిపడ్డ రాళ్లు

విశాలాంధ్ర -చీమకుర్తి : చీమకుర్తి మండలం ఆర్.యల్. పురం క్వారీలో రాత్రి 9 గంటలకు గోడ అంచులు విరిగిపడటంతో భారీ ప్రమాదం తప్పింది. క్వారీలోని జాయింట్ లేయర్ విరిగి కిందనే ఉన్న మిషనరీ పై పడటంతో మిషనరీ దెబ్బ తిన్నది. ఈ ప్రమాదం జరగడానికి ముందే కార్మికులు పని ముగించుకుని పైకి వచ్చారు. పైకి వచ్చిన కార్మికులు ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని చూసి మేము గాని కింద ఉన్నట్లయితే ప్రాణాలు కోల్పోయే వారిని వాపోయారు. క్వారీలలో భద్రతా వారోత్సవాలను ప్రతి సంవత్సరం నిర్వహిస్తూ ఉంటారు. క్వారీలను భద్రతా వారోత్సవాల్లో భాగంగా తనిఖీలు చేసి వారు ఎంతవరకు వారి భద్రత పట్ల మిగతా 2 లో ...

పొగాకు కొనుగోలు చేపట్టాలి

- ఏపీ వ్యవసాయ మార్కెటింగ్ శాఖ డైరెక్టర్,ఎస్ డబ్ల్యూసి మేనేజింగ్ డైరెక్టర్ ఎం.విజయ సునీత

విశాలాంధ్ర - పర్చూరు : సంక్షోభం నుంచి రైతులను బయటకు తెచ్చేలా పొగాకు కొనుగోలు చేపట్టాలని ఏపీ వ్యవసాయ మార్కెటింగ్ శాఖ డైరెక్టర్,ఎస్ డబ్ల్యూసి మేనేజింగ్ డైరెక్టర్ ఎం.విజయ సునీత తెలిపారు.జిల్లాకు వచ్చిన ఎండి విజయ సునీత,జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి పర్చూరు మండలంలో శనివారం పర్యటించా రు.పర్చూరు మండలం మార్కెట్ యార్డులోని గోదాములో నిల్వచేసిన పొగాకు బేళ్లను ఎండి విజయ సునీత,జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి నిశితంగా పరిశీలించారు.కొనుగోలు చేసిన తీరుపై ఆరా తీశారు.వాటి నాణ్యత ప్రమాణాలను పరి శీలించారు. జిల్లా పర్యటనలో భాగంగా బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలులు,గోదాములలో నిల్వ, ప్రాసెసింగ్ ప్రక్రియ ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో పర్చూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో సమావేశం అయ్యారు.సంక్షోభం నుంచి రైతులను బయటికి తెచ్చే అంశాలపై సుధీర్ఘంగా చర్చించారు. కొనుగోలులకు సంబంధించిన దస్త్రా లు ఆమె పరిశీలించారు.పొగాకు ప్రాసెసింగ్ కొరకు సిద్ధం చేసిన డబ్ల్యుబిఆర్, డబ్ల్యుబిఎల్,డబ్ల్యుబిఎక్స్ రకాల నమూనాలను పరిశీలించారు.సంక్షోభంలో ఉన్న బ్లాక్ బర్లీ పొగాకు రైతులను ఆదుకోవడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని ఎండి విజయ సునీత చెప్పారు.పొగాకు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.ఇప్పటి మిగతా 2 లో ...

తప్పిన భారీ ప్రమాదం

(మొదటిపేజీ తరువాయి)

చర్యలు తీసుకున్నారో తెలియట్లేదు. క్వారిలను తనిఖీ చేసి ఎక్కడ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందో తెలియజెప్పి క్వారీ యజమానులను ఎలెర్ట్ చేయాల్సిన అధికారులు భద్రతా వారోత్సవాలను తూతూ మంత్రంగా నిర్వహిస్తున్నారు. క్వారీలో అనుమతించిన దానికంటే ఎక్కువ లోతుకు వెళ్లి క్వారీ నిబంధనలకు గాలికివదిలి క్వారీలను నిర్వహిస్తున్నారు. దీనివలన ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయనేది వాస్తవం. గ్రానైట్ క్వారీలను 300 అడుగుల లోతు వరకు మాత్రమే మైనింగ్ చేయవలసిన ఉంటుంది. అంత లోతు కంటే ఎక్కువగా వెళ్ళినతే ప్రమాదాలు జరుగుతాయని తెలియని విషయం కాదు. గ్రానైట్ క్వారీల్లో ప్రమాదాలు నివారించడానికి ప్రతిష్టమైన చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు మండల కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాలం సుబ్బారావు మాట్లాడుతూ క్వారీలో జరిగిన ఘటన పెను ప్రమాదం తప్పిందని భోజన విరామం సమయం కావడం వలన ప్రాణ నష్టం జరగలేదని అన్నారు. మైనింగ్ అధికారులు నిరంతర పర్యవేక్షణ లేకపోవడం వల్ల ప్రమాదాలు పట్ల కఠినంగా వ్యవహరించకపోవడం వలన ఈ ఘటన జరుగుతున్నాయని అన్నారు. మైనింగ్ అధికారి నిరంతరం పర్యవేక్షణ చేసే విధంగా ఒంగోలులో మైనింగ్ ఆఫీసర్ ఏర్పాటు చేయాలని కార్మికులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.

పోలీస్ ఉద్యోగుల కుటుంబాలకు అండగా ఉంటాం : ఎస్పీ తుషార్ డూడి

చెందిన పోలీస్ ఉద్యోగుల కుటుంబ సభ్యులకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.జిల్లా పోలీస్ యంత్రాంగం వారి కుటుంబ సభ్యులు అందరూ పోలీస్ కుటుంబంగా భావిస్తామన్నారు.వారి సంక్షేమం చూడాల్సిన బాధ్యత మా మీద ఉందని,ఎవరైనా సమస్యలు ఎదుర్కొంటుంటే స్వయంగా మాకు తెలుపవచ్చున్నారు.వ్యక్తిగత,కుటుంబ, పిల్లల చదువుల వంటి ఏ సమస్యలైనా తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.కారుణ్య నియామకాలు వేగవంతంగా జరిగే విధంగా తగిన చర్యలు తీసుకుంటు న్నామని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఓ వి.శ్రీనివాసరావు, సిసిఎస్ డిఎస్పీ పి.జగదీష్ నాయక్,రిజర్వ్ ఇన్స్పెక్టర్ షేక్ మౌలుద్దీన్,డిపిఒలోని వివిధ విభాగాల సిబ్బంది,ఉద్యోగ విరమణ చేసిన పోలీస్ ఉద్యోగులు,మరణించిన పోలీస్ ఉద్యోగుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం

విశాలాంధ్ర - గిద్దలూరు : 32 సంవత్సరాలు ఉపాధ్యాయునిగా విద్యార్థులను జ్ఞానంతో అభివృద్ధి పథంలో నిలిపిన వెంకటేశ్వర్లు ను సన్మానించడం హర్షదాయకమని ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ నాయకుడు బిఎస్ నారాయణరెడ్డి అన్నారు. వివిధ రంగాల్లో రాణిస్తున్న వారిని గుర్తించి వారిని సన్మానించి గౌరవించుతున్నట్లు నారాయణరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లంకపల్లి సగీర్, వేణుగోపాల్ రెడ్డి, షేక్ సుభాని, షేక్ నూర్ భాష పాల్గొన్నారు.

బస్సు షెల్టర్ ప్రారంభం

విశాలాంధ్ర-సిఎస్‌పురం : మండల పరిధిలోని అయ్యలూరి వారిపల్లి గ్రామంలో బేరి వివేకా నంద రెడ్డి తల్లిదండ్రులు బేరి శ్రీనివాసులురెడ్డి, రత్తమ్మ, కుమా రుడు వెంకటేశ్వర రెడ్డి జ్ఞాపకార్థం ప్రజల సౌకర్యార్థం కొత్తగా నిర్మించిన ప్రయాణికుల బస్సు షెల్టర్ ను శనివారం బేరి వివేకానంద రెడ్డి సౌక్యశ్రీ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యనిర్వాహకులు గ్రామ సర్పంచ్ ముత్యాల భారతి నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు సొంత నిధులతో బస్సు షెల్టర్ నిర్మాణం చేపట్టటం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా దాతలు బేరి వివేకానంద రెడ్డి సౌక్యశ్రీ మరియు కార్యనిర్వాహకులు ముత్యాల భారతి నారాయణరెడ్డి లను సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు.

వృత్తి నైపుణ్యాన్ని పెంచుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

మార్పులకు నాంది పలుకుతుందని అలాంటి వార్త వాస్తవికకు దగ్గరగా ఉండాలని సూచించారు. ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియాతో పాటు సోషల్ మీడియా ప్రభావం ప్రస్తుతం ఎక్కువగా ఉందని తెలిపారు. రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న శిక్షణ తరగతుల్లో జర్నలిస్టులు అన్ని విషయాలు తెలుసుకోవాలని సూచించారు. గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ ఏడు అంశాలపై నిర్వహిస్తున్న ఈ శిక్షణా తరగతులు గ్రామీణ విలేకరులకు వారికి ఎంతో ఉపయుక్తంగా ఉంటాయన్నారు. ప్రభుత్వం చట్టాలను అమలు చేస్తుంటే, సంబంధిత చట్టాలు సక్రమంగా అమలు జరుగుచున్నవా లేదా అని మరియు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంతో పాటు ప్రభుత్వాలు చేయవలసిన కొన్ని విషయాలను తెలియచెపుతూ, విశ్లేషాత్మకంగా వాస్తవిక దృక్పథంతో వున్నటు వంటి కథనాలను తెలియ చేయాల్సిన భాధ్యత పాత్రికేయులపై ఉందన్నారు. బిజెపి రాష్ట్ర నాయకులు డా. ఏలూరి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ పశ్చిమ ప్రాంత అభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర కీలకంగా ఉందని అన్నారు. మార్కాపురం కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేయాలని జరుగుతున్న ఉద్యమంలో జర్నలిస్టులు కూడా కీలకపాత్ర పోషించారని తెలిపారు. సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా జర్నలిస్టులకు రెండు రోజుల పాటు శిక్షణ తరగతులు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. అనంతరం అమరావతిలో ఆంధ్రజ్యోతిలో సీనియర్ క్రైం బ్యూరోచీఫ్‌గా ఉన్న రమేష్ క్రైం వార్తలపై జర్నలిస్టులకు మెలకువలు తెలియజేశారు. అనంతరం గ్రామీణ వార్తలు, కథనాలపై ఐజేయూ కార్యదర్శి డి సోంసుందర్ శిక్షణ ఇవ్వగా వాస్తవ, అవాస్తవ కథనాలపై ది హాన్స్ ఇండియా బ్యూరో చీఫ్ నరేష్ వివరించడం జరిగింది. అనంతరం వచ్చిన అతిథులను ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎన్‌వి రమణ, డి కనకయ్య, మార్కాపురం ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు మోహన్‌రెడ్డితో పాటు స్థానిక యూనియన్ నాయకులు అతిథులకు శాలువా కప్పి మెమెంటో అందజేసి సత్కరించారు.

పొగాకు కొనుగోలు చేపట్టాలి

(మొదటిపేజీ తరువాయి)

వరకు కొనుగోలు చేసిన పొగాకును ప్రాసెసింగ్ చేయడానికి ప్రణాళిక రూపొందించాలన్నారు.గోదాముల నిల్వ సామర్థ్యం బాపట్ల జిల్లాలో లేకపోతే పొరుగు జిల్లాలో గోదాములకు వాటిని తరలించాలన్నారు. అందుకు సంబంధించిన ప్రతిపాదనలు పంపాలన్నారు. పొగాకును నిల్వ చేసి భద్రపరచడానికి నాలుగు ప్రాసెసింగ్ కేంద్రాలు మాత్రమే ఉన్నాయన్నారు.రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసినట్లు ధ్రువీకరణ పత్రాలు,వారి బ్యాంకు ఖాతాల పరిశీలన పూర్తయితే తక్షణమే వారికి నగదు పంపుతామన్నారు.మార్కెట్ యార్డులలో గోదాములు చాలకపోతే వేరే హౌసింగ్ కార్పొరేషన్ గోదాములు ఉపయోగించుకోవాలన్నారు. అవి చాలక పోతే ప్రైవేట్ గోదాములను గుర్తించాలన్నారు.బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలు సెప్టెంబర్‌లోగా పూర్తి చేయాలని కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు.బాపట్ల జిల్లాలో 42 పొగాకు కొనుగోలు ద్వారా 9,900 టన్నుల బ్లాక్ బర్లీ పొగాకును కొనుగోలు చేశామన్నారు.ఇప్పటి వరకు 6,396 మంది రైతుల నుంచి పొగాకు కొనుగోలు చేసినట్లు వివరించారు.ప్రస్తుతం జిల్లాలో ఆరు కొనుగోలు కేంద్రాలు కొనసాగుతున్నాయన్నారు.రైతులు అధైర్య పడవద్దని,వారికి అవగాహన కల్పిస్తూనే పొగాకు కొనుగోలు చేపట్టాలని పలు సూచనలు చేశారు.ప్రతిరోజు 300 మంది రైతుల నుంచి 600 టన్నులు పొగాకును కొనుగోలు చేయడమే లక్ష్యంతో అధికారులు ముందుకు సాగాలని ఆదేశించారు.రైతులను ఇబ్బందులు పెడితే ఉపేక్షించేది లేదన్నారు.అధికారులంతా సమన్వయం, స్ఫూర్తితో పనిచేయాలన్నారు.ఈ సంవత్సరం పొగాకు సాగు నిషేధం విధించినందున ఒక్క మొక్క సాగులో లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.రైతుల నుంచి కొనుగోలు చేసిన బ్లాక్ భర్లీ పొగాకు నిల్వ చేయడానికి 18 వ్యవసాయ మార్కెటింగ్ శాఖ గోదాములను గుర్తించామని కలెక్టర్ వెంకట మురళి తెలిపారు.గుర్తించిన ఆ గోదాములలో పొగాకు నిల్వ చేయడానికి 1.37 లక్షల చదరపు అడుగుల సామర్థ్యం ఉందన్నారు.ప్రకాశం,గుంటూరు జిల్లాల్లోని సిఎస్ పురం,దర్శి,గన్నవరం,జగ్గయ్యపేట,పిడుగురాళ్ళ, నడికుడి గోదాములకు పొగాకును తరలించడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.ఇప్పటికే ప్రణాళికలు రూపొందించా మన్నారు.మరో 11 ప్రైవేట్ గోదాములు ఖాళీగా ఉన్నట్లు గుర్తించామని,వాటిని వినియోగించడానికి అనుమతుల కొరకు ప్రభుత్వానికి నివేదించామన్నారు.రైతుల నుంచి ఎకనాలెడ్జిమెంట్ పూర్తి కాగానే వారి బ్యాంకు ఖాతాలకు నగదు జమవుతుందన్నారు.ఒక నెలలో వెయ్యి మెట్రిక్ టన్నులు పొగాకును ప్రాసెసింగ్ చేయడానికి ప్రణాళిక రూపొందించాలన్నారు.ప్రస్తుతం పర్చూరు, యద్దనపూడి, ఇంకొల్లు,అద్దంకిలోని తమ్మవరం,కొరిశపాడులోని గోదాములు నిండాయన్నారు.నిండిపోయిన గోదాముల నుంచి పొగాకు తక్షణమే తరలించాలని ఆదేశించారు.కొనుగోలు చేసే పొగాకులో సిఆర్ అధికంగా లేకుండా చూడాలన్నారు.కొనుగోలు సమయంలో లోపాయి కారి ఒప్పందాలతో రైతులను ఇబ్బందులు పెడితే ఉపేక్షించేది లేదన్నారు.వారి వెంట మార్కెటింగ్ శాఖ ఆర్జెడి కె.శ్రీనివాసరావు,ఆర్‌డిడి ఎం.దివాకర్,మార్కెటింగ్ శాఖ జిల్లా అధికారి కె.రమేష్ బాబు,మార్క్ ఫెడ్ జిఎం కరుణశ్రీ, ఆర్డీఓ పి.గ్లోరియా,ఏఎంసీ చైర్మన్ గుంజి వెంకట్రావు,టిడిపి రాష్ట్ర కార్యదర్శి కారుమంచి కృష్ణ,తదితరులు ఉన్నారు.

అభివృద్ధి పనులకు ఆమోదం

విశాలాంధ్ర - గిద్దలూరు : అభివృద్ధి పనుల కోసం చేసిన తీర్మాలను మున్సిపల్ కౌన్సిల్ ఏక కంఠంతో ఆమోదం తెలిపింది. శనివారం గిద్దలూరు మున్సిపాలిటీ కౌన్సిల్ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కౌన్సి లర్లు పట్టణంలోని ఆయా ప్రదే శాల్లో ఏర్పాటు చేయబోయే అభి వృద్ధి పనులు ప్రత్యేకతను జరి గేందుకు చర్యలు తీసుకొని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఆమోదం తెలిపారు. 14 పనులకు ఆమోదం లభించినట్లు కమిషనర్ రమణబాబు తెలిపారు.

3న ఉచిత కంటి మెగా వైద్యశిబిరం

విశాలాంధ్ర -కంభం : శాంతిరామ్ సూపర్ స్పెషాలిటి హాస్పిటల్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 3తేది ఉదయం 9.గంటలకు స్థానిక కందులాపురం సెంటర్ శ్రీ, కృష్ణదేవరాయ బలిజ సేవా సంఘం కార్యాలయం ఆవరణలో కంటి పరీక్షలు నిర్వహించబడునని భార త కమ్యూనిస్ట్ పార్టీ కార్మిక సంఘా ల నాయకులు షేక్ మహమ్మద్ ఇబ్రహీం తెలిపారు . పరీక్షల అనంతరం శుక్లాలు ఉన్నవారికి ఆపరేషన్ అవసరమున్న వారికి అదే రోజు వారి వాహనంలో నంద్యాల శాంతిరామ్ ఆసుపత్రి కి తీసుకొని వెళ్లి కంటి ఆపరేషన్లు చేసి మరలా వారి వాహనంలో కంభం నకు తీసుకువస్తారని పేర్కొన్నారు . ఈహెచ్ఎస్ కార్డులు లతో పాటుగా ఆధార్ కార్డులు రావాలని తెలిపారు .

కేంద్రీయ విద్యాలయంలో ఇన్వెస్టిచర్ సెర్మనీ వేడుకలు

విశాలాంధ్ర-పెద్దారవీడు : మండలంలోని రాజంపల్లి గ్రామంలోని కేంద్రీయ విద్యాలయంలో ఇన్వెస్టిచర్ సెర్మనీ వేడుకలు విద్యాలయం ప్రిన్సిపల్ కర్తార్ సింగ్ గుర్జార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి ప్రగడ శ్రీనివాసులు పాల్గొని పాఠశాల విద్యార్థి సంఘ నాయకులుగా ఎన్నికైన విద్యా ర్థులకు బ్యాడ్జీలు తొడిగి సన్మానించారు. ఈ పాఠశాల సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

గణేష్ విగ్రహానికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-పామూరు : స్థానిక అంకాలమ్మ వీధిలో ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ నివాసం వద్ద ఏర్పాటుచేసిన గణేష్ విగ్రహానికి మండలంలోని పలువురు ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకుపాటి కుటుంబ సభ్యులు ప్రముఖులను శాలువాలతో ఘనంగా సన్మానించి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం పసుపులేటి వీరయ్య దంపతుల ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకొని అన్న ప్రసాదం స్వీకరించడం జరిగింది. వినాయక చవితి నుంచి విఘ్నేశ్వరుని మండపం వద్ద ఆకుపాటి ఆధ్వర్యంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోపాడు రిజర్వాయర్ చైర్మన్ చుంచు కొండయ్య, అచ్చమాంబ దేవస్థానం చైర్మన్ అడుసుమల్లి నరసింహులు, విద్యుత్ శాఖ ఏడి కృష్ణారెడ్డి సిబ్బంది, విద్యశాఖ ఎంఈఓ కోటిరెడ్డి , పంచాయతీ కార్యదర్శి జీవి అరవింద రెడ్డి,బిల్డర్ పువ్వాడి వెంకటేశ్వర్లు తెలుగు యువత పట్టణ అధ్యక్షులు మెంటా నరసింహారావు, పట్టణ టిడిపి అధ్యక్షులు సయ్యద్ అమీర్ బాబు, పందిటి హరీష్, మాజీ ఎంపీటీసీ కోటిరెడ్డి, బిజెపి నాయకులు కొండిశెట్టి రమణయ్య, పోతురాజు వెంకటరత్నం, ఎంపీటీసీ నయాబా, జనసేన యలమందుల రహముల్లా, నరసింగు సాంబయ్య, మోబీనా మౌలాలి గద్దె సుధాకర్, రాఘవ, వార్డు నెంబర్లు ఆవుల నారాయణ, నీరుకట్టు రసూల్, సందాని, మహేష్, నరసింహారావు, కొండయ్య, ఖాజారంతుల్లా, గద్దె శేషు, వెంకటరావు, ఫత్తు మస్తాన్ పాల్గొన్నారు.

ముండ్లమూరులో...

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలో వినాయకుని వేడుకలు నాల్గవ రోజు ఘనంగా జరుగుతున్నాయి. మండలంలోని ముండ్లమూరు, పసుపు గల్లు, పెదవులగల్లు, చింతలపూడి, వేముల బండ, వేముల, బసవపురం, పులిపాడు, కమ్మవారిపాలెం, భీమవరం, పూరి మెట్ల, ఉమామహేశ్వరపురం, వేంపాడు, పోలవరం, శంకరాపురం, మారెళ్ళ, తూర్పు కంభంపాడు, సింగనపాలెం, తమ్మలూరు, నాయుడుపాలెం, తదితర గ్రామాలలో 94 విగ్రహాలు ఏర్పాటు చేశారు. అందులో మూడు విగ్రహాలు నిమజ్జనం జరిగాయి. ముండ్లమూరులోని రామాలయం వద్ద, వీరభద్రుని ఆలయం వద్ద, నాగారుపమ్మ దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల వద్ద నాలుగవ రోజు శనివారం ఘనంగా పూజలు అందుకుంటున్నాడు. పీటలపై కంకణాల వెంకటరావు,అనిత, బేతపూడి రామలింగయ్య, సుబ్బులు, నవ్య, కుమ్మిత వెంకటరెడ్డి, రమణ దంపతులు పీటలపై కూర్చుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయక విగ్రహాల వద్ద తీర్థప్రసాదాలు అందజేసి, భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్నారు. పూజారి నగేష్ శర్మ వేద మంత్రోచ్ఛరణలతో పూజలు జరిగాయి.

జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

2న దర్శిలో జాబ్‌మేళా

విశాలాంధ్ర-ముండ్లమూరు : ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధిసంస్థ ఆధ్వర్యంలో వచ్చేనెల 2వ తేదీ దర్శి పట్టణంలోని పీటీఎస్ కన్వెన్షన్ సెంటర్ నందు టీడీపీ దర్శి ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఆధ్వర్యంలో జాబ్ మేళా ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎంపీడీవో ఎం శ్రీదేవి అన్నారు. మండలంలోని యువతీ యువకులు ఐటీ, ఐటిఈఎస్, బిఎఫ్ఎస్ఐ, మాన్యుఫ్యాక్చరింగ్, మెడికల్, ఫార్మాస్యూటికల్, రిటైల్, టెలికాలింగ్ ప్రధాన రంగాలలో అర్హత గల యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉద్యోగాలు పొందాలని అన్నారు. వివరాలకు ఎం గోపీకృష్ణ 8897964505, షేక్ ఫిరోజ్‌గాంధీ 7013950097, 9988853335-871255686-8790118349-8790117279 మొబైల్ నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

కొమరోలులో తెలుగు భాషా దినోత్సవం

విశాలాంధ్ర-కొమరోలు : దేశభాషలందు తెలుగుభాష లెస్స అయినదని తెలుగు భాష దినోత్సవం సందర్భంగా కొమరోలులోని ఎస్బి. ఎన్. ఆర్. ఎం పాఠశాలలో ఏర్పాటు చేసిన తెలుగు భాషా దినోత్సవం కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ బంధువుల నారాయణమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి స్థానిక ప్రధానోపాధ్యాయుడు సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు. తెలుగు భాషా తనం ఉట్టిపడే విధంగా ప్రిన్సిపాల్ రేవతి తమ విద్యార్థులతో సాంప్రదాయ దుస్తులను ధరింపజేసి, తెలుగు భాషా ప్రాముఖ్యతను, తెలుగు వర్ణమాలను, తెలుగు బొమ్మల కొలువును,తెలుగు ప్రాముఖ్యతను తెలిపే సాంస్కృతిక కార్యక్రమాలను విద్యార్థులచే నిర్వహింపజేసి చూపరులను అలరింపచేశారు.

విఘ్నేశ్వరుడిని దర్శించుకున్న 'దద్దాల'

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని పలు గ్రామాలలో ఏర్పాటు చేసి ఉన్న గణేష్ విగ్రహాల మండపాలను కనిగిరి వైసీపీ ఇన్‌ఛార్జి దద్దాల నారాయణ యాదవ్ మండల నాయకులతో కలిసి శనివారం సందర్శించారు. దూబగుంట, బోదవాడ లో గణేష్ మండపాన్ని సందర్శించి విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేశారు. విఘ్నాలను తొలగించి విజయపథంలో నడిపించే విఘ్నేశ్వరుడి కరుణా కటాక్షాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. అనంతరం గణేష్ గ్రామ ఉత్సవ కమిటీ సభ్యులు దుశ్శాలువతో ఘనంగా సన్మానించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి, జడ్పిటిసి చప్పిడి సుబ్బయ్య,కల్లూరి రామిరెడ్డి,గట్ల విజయభాస్కర్ రెడ్డి,ఆవుల భాస్కర్ రెడ్డి,కోడూరి రామ సుబ్బారెడ్డి, శ్రీరామ శ్రీనివాసులు,ఉడుముల మధుసూదన్ రెడ్డి , గోడి నారాయణరెడ్డి,బూరెడ్డి శ్రీనివాసుల రెడ్డి,గోవింద కొండారెడ్డి,దొడ్డా నాగభూషణం,బూరెడ్డి తిరుపాలు రెడ్డి, మొగల్లూరు మాళ్యాద్రి,సింగమనేని నారాయణ, దొడ్డా చెంచయ్య,యుగుటూరి రాములు, దండే బోయిన శ్రీను,బొడ్డు కోటేశ్వరరావు,దొడ్డా యలమంద తదితరులు పాల్గొన్నారు.

1న కొనకనమిట్లలో రెవెన్యూ సదస్సు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండల కేంద్రమైన కొనకనమిట్లలోని తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం ఉదయం 10 గంటల నుంచి తహసీల్దార్ కార్యాలయములో రెవెన్యూ సదస్సు జరుగుతుందని మండల టిడిపి అధ్యక్షులు మూరబోయిన బాబురావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి హాజరవుతారన్నారు. రెవెన్యూ సమస్యలపై అర్జీలు దాఖలు చేసుకోవాలని కోరారు.

బికె పాడులో స్కూల్ కాంప్లెక్స్ సమావేశం

విశాలాంధ్ర -తాళ్లూరు: బొద్దికూర పాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ప్రాథమిక స్థాయి స్కూల్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ఉపాధ్యాయుడు గుండూరి నాగరాజు విద్యార్థులకు తెలుగు, ఇంగ్లీషు, గణితంలో చతుర్విధ ప్రక్రియలు వంటి విషయాలను తెలియజేస్తూ తయారు చేసిన టీఎల్ఎం అకట్టుకున్నది. కాంప్లెక్స్ సెక్రటరీ సుబ్రమణ్యా చారి , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై అశ్రద్ధ వహిస్తే కఠిన చర్యలు

మునిసిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

విశాలాంధ్ర - కనిగిరి : పారిశుధ్యం పట్ల అశ్రద్ధ వహిస్తే కఠిన చర్యలు తప్పవని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. సమస్య పరిష్కారం కార్యక్రమంలో భాగంగా కనిగిరి పట్టణంలోని 5,7,8వ వార్డుల్లో పర్యటించగా వార్డుల్లో అపరిశుభ్రంతో దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నామని ప్రజలు ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించి చైర్మన్ సంబంధిత అధికారులును పిలిపించి వెంటనే వార్డులోని పారిశుధ్య సమస్యలును పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని సూచించారు. త్వరితగతిన సమస్యను పరిష్కరించకపోతే ప్రభుత్వ పరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పారిశుధ్యం మెరుగుగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని ప్రజా ఆరోగ్యమే మన ముఖ్యధేయమని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో శానిటరీ కార్యదర్శులు నాగలక్ష్మి మాలకొండయ్య స్థానిక నాయకులు రహిమాన్ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నిమజ్జనానికి తరలిన వినాయకుడు

విశాలాంధ్ర -వెలిగండ్ల: మండలంలోని రాళ్లపల్లి గ్రామానికి చెందిన వినాయకుడి విగ్రహాన్ని మండల తెలుగు రైతు అధ్యక్షులు మీనిగా కాశయ్య , రాళ్లపల్లి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ ని విగ్రహాన్ని శనివారం నిమజ్జనానికి తరలించారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

వినాయక నిమజ్జనంలో జాగ్రత్తలు తప్పనిసరి

సీఐ భీమా నాయక్

విశాలాంధ్ర-పామూరు రూరల్ : ఆదివారం జరిగే వినాయక నిమజ్జన సమయంలో జాగ్రత్తలు పాటించాలని సీఐ భీమా నాయక్ అన్నారు. శనివారం సాయంత్రం స్థానిక సర్కిల్ కార్యాలయం ఆవరణలో వినాయక మండపంల కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. . ముఖ్య అతిథిగా పంచాయతీ కార్యదర్శి అరవింద రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఐ భీమా నాయక్ మాట్లాడుతూ నిమజ్జనం రెండు గంటలకు ట్రాక్టర్ల పైకి విగ్రహాలను ఎక్కించే కార్యక్రమాలు తప్పనిసరిగా ప్రారంభం కావాలని, 10 గంటల లోపు నిమజ్జనం పూర్తి చేసుకొని ఎవరి ఇళ్లకు వాళ్లు చేరుకోవాలన్నారు. ఊరేగింపులు ఎవరికి ఇబ్బందులు కలగకుండా ప్రశాంతంగా నిర్వహించుకోవాలన్నారు. వినాయక విగ్రహం ఏర్పాటు చేసిన ట్రాక్టర్లలో పిల్లలను కూర్చోపెట్టకూడదన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ఆయా మండపాల కమిటీ సభ్యులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇంకా పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై టి కిషోర్ బాబు, మండపముల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బర్లీ పొగాకు కొనుగోలు చేయాలి

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : రైతుల వద్ద ఉన్న బర్లీపొగాకును రాష్ట్ర ప్రభుత్వం చివరి ఆకువరకు కొనుగోలు చేస్తామని ప్రకటించిన విధంగా వెంటనే కొనుగోలు చేయాలని చేసిన వెంటనే రైతుల ఖాతాలో కొనుగోలు చేసిన పొగాకు నగదును జమచేయాలని రైతు సంఘం జిల్లా, మండల అధ్యక్షులు జె జయంతిబాబు, శ్రీకాంత్‌లు డిమాండ్ చేసారు. శనివారం మండలంలోని ఈదుమూడి , ముప్పాళ్ళ, తిమ్మసముద్రం, ఒమ్మెవరం, కండ్ల గుంట, నాగులుప్పలపాడు, పోతవరం తదితర గ్రామాల్లో బర్లీపొగాకు రైతులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఏడాది ప్రైవేట్ కంపెనీలు బర్లీపొగాకు ఎంత ఉన్న కొనుగోలు చేస్తామని రైతులను ప్రోత్సహించి బర్లీ పొగాకును సాగు చేయించారు. తీరాపంట చేతికి వచ్చిన తరువాత కొన్ని కంపెనీలు కొనుగోలు చేయకుండా చేతులెత్తివేయడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో రైతులు రైతుసంఘా లను సంప్రదించి దాంతో ఆసంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రప్రభుత్వమే నిధులు కేటాయించి బర్లీ పొగాకు పూర్తిగా కొనుగోలు చేయాలని పలు దఫాలుగా ఉద్యమించారు. దాంతో దిగివచ్చిన రాష్ట్రప్రభుత్వం మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దింపి రెండు నెలల నుండి కొనుగోలు ప్రారంభించింది. అయినప్పటికి సగం మంది రైతుల వద్దనే కొనుగోలు చేసారు .కానీ కొంత మంది రైతులు అమ్ముకోలేక నిల్వచేయడానికి వసతులు లేక పలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. . ఈ నేపధ్యంలో ప్రభుత్వం ఇచ్చిన హామీమేరకు చివరి ఆకు వరకు కొనుగోలు చేయాలని కోరుతూ సోమవారం కలెక్టరేట్ వద్ద రైతు సంఘాల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల బర్లీపొగాకు రైతులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర epaper.visalaandhra.com ఆదివారం 31 | ఆగస్టు | 2025

రేషన్ సకాలంలో పంపిణీ చేయాలి

విశాలాంధ్ర -తాళ్లూరు: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన దివ్యాంగులకు, వృద్దులకు రేషన్ ఇంటి వద్దకే పథకం త్వరితగతిన లబ్ధిదారులకు అందేలా చూడాలని డిప్యూటి తహసీల్దార్ ఫణి కోరారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శనివారం మండల రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. డిప్యూటీ తహసీల్దార్ మాట్లాడుతూ జిల్లాలో దివ్యాంగులకు, వృద్ధులకు రేషన్ పంపిణీలో మండలం పర్సంటేజీలో చాలా వెనబడి ఉన్న విషయాన్ని గుర్తు చేసారు. 1వ తేది నుండి కార్డు లబ్ధిదారులు అందరికి ఉదయం ఏడు గంటల నుండి రేషన్ పంపిణీ చెయ్యాలని కోరారు. కార్డు దారులకు మెరుగైన సేవలు అందించాలని , సకాలంలో పంపిణీ చేసి మెరుగైన పర్సంటెజిని సాధించాలని సూచించారు. విఆర్ఓ చంద్రశేఖర్ రావు, డీలర్ల సంఘ మండల అధ్యక్షుడు పిన్నక రమేష్ , సుబ్బా రెడ్డి, మాగంటి శ్రీను, బ్రహ్మా రెడ్డి, సాయి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పరిటాల జయంతి

విశాలాంధ్ర -తాళ్లూరు: టిడిపి దివంగత ఎమ్మెల్యే పరిటాల రవీంద్ర జయంతి వేడుకలు శనివారం తూర్పుగంగవరంలో ఘనంగా నిర్వహించారు. టిడిపి మైనార్టీ సెల్ నాయకులు షేక్ మహమ్మద్ బిల్లాలుద్దీన్ మాట్లాడుతూ పీడిత ప్రజల స్వేచ్ఛ స్వాంతంత్ర్యం సాధించిన ధన్యజీవి పరిటాల అని కొనియాడారు. దర్శి నియోజక వర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మీరామెహినుద్ధీన్ మాట్లాడుతూ జనం హృదయాలలో నిత్యం వెలిగే చైతన్య జ్యోతి పరటాల అని అన్నారు. లీగల్ సెల్ జిల్లా మాజీ అధ్యక్షుడు పరిటాల సురేష్ ఆయన జీవిత చరిత్రను వివరించారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు రామలక్ష్మయ్య , హనుమల వెంకటేశ్వర్లు, జాస్తి నారాయణ , దుర్గయ్య , లక్ష్మయ్య , కోటి రెడ్డి, బద్దుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

గణేష్ నిమజ్జనం

విశాలాంధ్ర -తాళ్లూరు: ఎబీసీ హైస్కూల్‌లో చిన్నారులు ఏర్పాటు చేసుకున్న గణనాథునికి మూడు రోజులు ప్రత్యేక పూజల అనంతరం ఉత్సాహంగా గంగ ఒడికి చేర్చారు. ఎబీసీ హైస్కూల్ కరస్పాండెంట్ టి . శ్రీనివాస రెడ్డి, ప్రిన్సిపాల్ కె వెంకటేశ్వరరావు, డైరెక్టర్ కాలేషాబాబులు మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా విద్యార్థులు భక్తి భావంతో పెరిగితే సమాజం పట్ల మరింత బాధ్యత ఉంటుందని అన్నారు. చిన్నారులు కోలాటం చేస్తూ గంగ ఒడికి చేర్చారు.

'పేస్'లో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ పొగ్రాం

విశాలాంధ్ర-ఒంగోలు: స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించబడిన ఏఐసీటీ ఈ స్పాన్సర్ వన్ వీక్ ఆన్లైన్ అటల్ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం ఆన్ ఆర్టిఫిషియల్ ఇంజనీరింగ్ సివిల్ ఇంజనీరింగ్ ఏ మల్టీ డిస్ప్లినరీ అప్రోచ్ కార్యక్రమం నిర్వహించారు. కళాశాల సెక్రటరీ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్ , కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జీవీకే మూర్తి, డీన్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ ఆర్ వీరాంజనేయులు,డీన్ అకాడమిక్స్ డాక్టర్ సి వి సుబ్బారావు,సివిల్ బాగా అధిపతి విభాగ అధిపతి డాక్టర్ జి గణేష్ నాయుడు, అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

ఆకట్టుకునే అంశాలతో విద్యాబోధన

- విద్యాబుద్ధులు నేర్పిస్తూ... వడివిడిగా ముందుకు
- అంగన్‌వాడీ కేంద్రాలకు ఆదరణ
- పెరుగుతున్న చిన్నారులు

విశాలాంధ్ర-పీసీపల్లి : బుడిబుడి అడుగులు వేసే చిన్నారులు ఆటలు ఆడుతూ.. పాటలు పాడుతూ.. అక్షరాలు నేర్చుకునేందుకు అంగన్‌వాడీ బాట పడుతున్నారు. దీంతో అంగన్‌వాడీ కేంద్రాలకు రోజురోజుకూ ఆదరణ పెరుగుతోంది. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా బోధిస్తూ అంగన్‌వాడీ టీచర్లు వారెవ్వా.. అనిపించుకుంటున్నారు. వివిధ ఆట వస్తువులు, చార్టులను తయారు చేసి చిన్నారులకు శ్రద్ధతో విద్యనందిస్తున్నారు. మూడేళ్ల వయస్సు నుంచే చిన్నారులను మురిపిస్తూ.. నూతన విద్యకు శ్రీకారం చుడుతూ గుర్తింపు తెచ్చుకుంటున్నారు. పీసీపల్లి మండల వ్యాప్తంగా మొత్తం 57 అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా.. ఇందులో 19 అద్దె భవనాలు, 31 సొంత భవనాలు, 07 ప్రభుత్వశాఖకు అనుసంధానంగా కొనసాగుతున్నట్లు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జరీనా తెలిపారు. ప్రస్తుతం పిల్లల సంఖ్య అంగన్‌వాడీ స్టెంటర్లలో పెరిగిందని ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు అంగన్‌వాడీ టీచర్లు అవగాహన కల్పించడం, తల్లిదండ్రులు సహకరించడంతోనే విజయవంతమవుతున్నామని శైలజ చెప్పారు.

గర్భిణులు, బాలింతలకు అవగాహన :-

గ్రామాల్లో గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం ఎలా తీసుకోవాలో అంగన్‌వాడీ కేంద్రాల్లో సమావేశాలు ఏర్పాటుచేసి చెబుతున్నారు. పోషక విలువలున్న పౌష్టికాహారాన్ని అందిస్తూ తగు సూచనలు, సలహాలు ఇస్తున్నారు. కాగా చిన్నారులకు ఎంత చెప్పినా వారు చెప్పిందే వేదం అన్న మాదిరిగా వ్యవహరిస్తుంటారు. దీంతో అంగన్‌వాడీ కేంద్రాలకు పిల్లలను పంపించేందుకు తల్లిదండ్రులు ఆసక్తి చూపుతున్నారు.

చక్కటి విద్యాబుద్ధులు నేర్పిస్తూ :-

ఆట పాటలు, కథలతో పాటు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ చిన్నారులకు విద్యాబుద్ధులు నేర్పిస్తున్నాం. ఇటు పిల్లలను కంటికి రెప్పలా చూసుకుంటూ.. అటు అంగన్‌వాడీ కేంద్రాలకు పిల్లలను పంపించేలా అవగాహన కల్పిస్తున్నారు పిల్లలు, గర్భిణులు, బాలింతలకు ప్రతిరోజూ పౌష్టికాహారాన్ని అందిస్తున్నారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

-ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జరీనా

రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుంది. అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే పౌష్టికాహారాన్ని గర్భిణులు, బాలింతలు తప్పనిసరిగా తీసుకోవాలి.రోజువారీగా పోషకాలతో కూడిన ఆహారం తీసుకుంటే ఆరోగ్యం పదిలంగా ఉంటుంది.

పత్తి దిగుమతి సుంకం తగ్గింపు

జీవోను ఉపసంహరించాలి

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : పత్తి దిగుమతి సుంకం తగ్గింపు జీవోను ఉపసంహరించుకోవాలని, సెప్టెంబర్ ఒకటో తేదీన మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద జరుగు నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కె. వీరారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం యర్రగొండపాలెంలోని సీపీఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత ప్రభుత్వం విదేశాల నుండి దిగుమతి చేసుకునే పత్తిపై 11శాతం దిగుమతి సుంకాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తూ జీవో ఇచ్చిందన్నారు. అమెరికాలో వ్యవసాయ సబ్సిడీలు ఎక్కువ పత్తి తక్కువ ధరకు వస్తుందన్నారు. మనదేశంలో కంపెనీలు ఏడాదికి అవసరమైన పత్తిని దిగుమతి చేసుకొని నిల్వ పెట్టుకుంటాయి. మరొక మూడు మాసాలలో మన దేశంలో పత్తి వస్తుంది. అప్పటికీ గోడౌన్లు నిండా పత్తి నింపుకున్న కంపెనీలు పత్తి కొనుగోలు చేయవన్నారు. మన దేశంలో జరుగుతున్న రైతుల ఆత్మహత్యలు అత్యధిక భాగం పత్తి రైతులే. ఈ దిగుమతులు వచ్చిపడితే ఈ ఏడాది పత్తి రైతులు మరింత నష్టపోతారన్నారు. ఆగస్టు 15వ తేదీన ప్రధానమంత్రి మన దేశ రైతాంగానికి అండగా నిలబడతామని మూడుసార్లు వక్కాణించి చెప్పారు. సెప్టెంబర్ 1, 2, 3 తేదీల్లో గ్రామ గ్రామాన రైతులు సమావేశాలు జరపాలని, సుంకాల తగ్గింపు జీవో ఉపసంహరించాలని పత్తికి సి2ం 50 ఫార్ములా ప్రకారం రూ.10,075 రూపా యలు మద్దతు ధర ప్రకటించాలని కోరుతూ తీర్మానం చేసి ఆ తీర్మానాలను భారత ప్రధాన మంత్రికి పంపాలని ఎస్కెఎమ్ పిలుపు ఇచ్చింద ˊన్నారు.ఈ సమావేశంలో రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య, అధ్యక్షులు మన్నె సాంబశివరావు, గౌరవ అధ్యక్షులు టీసీఎచ్ చెన్నయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, వెంకట శివయ్య, మొగిలి వెంకటేశ్వర్లు, చట్టం వీరయ్య పాల్గొన్నారు.

గ్రామ కమిటీలను ఏర్పాటు చేసుకోవాలి

విశాలాంధ్ర- వెలిగండ్ల: గ్రామ కమిటీలను త్వరగా ఏర్పాటు చేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గుంటకు తిరుపతిరెడ్డి మండల నాయకులకు సూచించారు. శనివారం మండలంలోని గుడిపాటిపల్లి నందు అన్నెం వెంకట్ రెడ్డి నివాసంలో మండల నాయకులతో సమావేశ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గజ్జల వెంకటరెడ్డి మాజీ సింగిల్ విండో అధ్యక్షులు పొల్ల సుబ్రమణ్యం ,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కటికల వెంకటరత్నం, మాజీ సర్పంచ్ కె వెంకట రామయ్య, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు కాకర్ల వెంకటేశ్వర్లు, సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు, తాతపూడి నాని, గంజి రవీంద్రారెడ్డి, గుడిపాటిపల్లి నాయకులు వెన్న తిరుపతి రెడ్డి, నల్లబోతుల చెన్న కృష్ణయ్య, బత్తుల రామకృష్ణ, బండ్లమూడి తిరుపాలు అమ్మిరెడ్డి ఈశ్వర్ పాపి జర్నీ రాఘవరెడ్డి గోన రమేష్ దేవదానం షారోన్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పంట భూములను కార్పొరేట్లకు కట్టపెట్టే

ప్రయత్నాలు విరమించుకోవాలి

విశాలాంధ్ర-ఒంగోలు: సిపిఐ ఎంఎల్ రెడ్ స్టార్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కమిటీ సమావేశాలు 29,30 తేదీలలో ఒంగోలులో జరిగాయి. ఈ సమావేశాలకు మన్నవ హరిప్రసాద్ అధ్యక్షత వహించారు. దేశంలోనూ రాష్ట్రంలోనూ రాజకీయ పరిస్థితులను ప్రజా సమస్యలను ఉద్యమ నిర్మాణ ప్రజాసంఘాల అభివృద్ధి గురించి సమావేశంలో ముఖ్యంగా చర్చించడం జరిగింది. సమావేశంలో కేంద్ర కార్యదర్శి పీజే జేమ్స్ రాజకీయ పరిస్థితులను ఫాసిస్టు సంస్థ అయిన ఆర్ఎస్ఎస్ పుట్టి వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సెప్టెంబర్ 27న దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో ఒకేసారి ఫాసిస్టు వ్యతిరేక సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.నిర్మాణ సమస్యలను గురించి వివరించడం జరిగింది. సమావేశ నిర్ణయాలను మన్నం హరిప్రసాద్ పత్రికలకు విడుదల చేయడం జరిగింది. అమరావతి రైతాంగానికి గతంలో ఇచ్చిన హామీలన్నిటిని అమలు చేయాలని మరో 50 వేల ఎకరాలు ల్యాండ్ పోలింగ్ ద్వారా తీసుకునే ప్రయత్నాన్ని విరమించుకోవాలని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయాలని రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తుంది. ఆర్ఎస్ఎస్ పుట్టి 100 సంవత్సరాలు పూర్తయిరోజైన సెప్టెంబర్ 27న జంగారెడ్డిగూడెంలో రాష్ట్రస్థాయి ఫాసిస్టు వ్యతిరేక సదస్సును నిర్వహించాలని నిర్ణయించడం జరిగింది. రాష్ట్రంలో పెరిగిపోతున్న గంజాయి కోకోయిన్ లాంటి మత్తు పదార్థాలను అరికట్టాలని ప్రజలను మద్యానికి బానిసలుగా చేసే కూటం ప్రభుత్వ విధానాలను విరమించుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.ఈ పాత్రికేయుల సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు ధన కుదరం రంగనాథం, కొల్లిపర వెంకటేశ్వరరావు ,భీమవరపు సుబ్బారావు ,వెనిగళ్ళ పుష్పలత పాల్గొన్నారు. అభినందనలతో

ఎయిడ్స్‌పై అవగాహన

విశాలాంధ్ర - చీరాల టౌన్ : రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ ఆధ్వ ర్యంలో, మహిళా మం డలి టిబి వారు ఇంటెన్సిఫైడ్ ఐ.ఈ.సి కాంపెయి న్‌ను శనివారం చీరాల భారతి జూనియర్ కళాశాల, విజ్ఞాన భారతి జూనియర్ కళాశాలలో నిర్వహిం చారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ మేనేజర్ కె.వెంకటరావు మాట్లాడుతూ హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధిని నివారించుకోవడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఈ వ్యాధితో బాధపడుతున్న వారిని వివక్షత లేకుండా సమాజం లో కలిసిమెలిసి జీవించాలన్నారు." ఈ కార్యక్రమంలో సీయెను, విజయబాబు, దానమ్మ, శిరీషరాణి, శ్రీగీత, జ్యోతి, దివ్యబాను, కళాశాల ప్రిన్సిపాల్ నాగమల్లేశ్వరరావు, వరదచార్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రేపటి నుంచి ఐసీడీఎస్ ప్రాజెక్టులో ఆధార్ క్యాంపు

విశాలాంధ్ర - సంతమాగులూరు : మండల కార్యాలయాల సముదాయంలో ఉన్న ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆఫీసులో ప్రత్యేక ఆధార్ క్యాంపు ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో జ్యోతి ర్మయి శనివారం ప్రకటనలో తెలిపారు. సెప్టెం బరు 1 నుంచి 7వ తేదీ వరకు ఆధార్ క్యాంపు కొనసాగుతుందని ఆయన పేర్కొ న్నారు. ఈ శిబిరంలో పేరు, పుట్టిన తేదీ, ఫోన్ నంబర్ వంటివి ఆధార్ కార్డుల్లో మార్పులు చేర్పులకు అవకాశం కల్పిస్తున్నట్లు చెప్పారు. మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కోరారు.

నిమజ్జనానికి తరలుతున్న గణనాథులు

విశాలాంధ్ర - యద్దనపూడి : మండలంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిసు న్నారు. ఈనెల 27 నుంచి కొలువు దీరిన గణనాథుడు ఉదయం, సాయంత్రం పూజా కార్యక్రమాలతో ఆరాధిస్తున్నారు. యద్దనపూడిలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం వద్ద లడ్డును వేలం పాట పెట్టగా గ్రామానికి చెందిన సూరిశెట్టి శ్రీనివాసరావు,రూ.26 వేలకు వేలంలో దక్కించుకున్నారు. నిర్వాహకులు గణేష్ మండపాల వద్ద కోలాటాలు ఏర్పాటు చేస్తున్నారు. విద్యుత్ దీపాలతో మండపాలను సర్వాంగ సుందరంగా అలం కరించారు. భక్తులకు, తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కనపర్తి నాగేశ్వరరావు, సూరిశెట్టి శ్రీనివాసరావు, షేక్ బాజీ, కొండల రాయుడు, సతీష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

మోటుపల్లి వద్ద సముద్రంలో బయటపడ్డ శ్రీకృష్ణుని విగ్రహం

విశాలాంధ్ర - చిన్న గంజాం : మండలంలోని మోటుపల్లి సముద్రతీరం లో శనివారం ఉదయం సమయంలో షుమారు 3 అడుగుల ఎత్తుగల శ్రీకృ ష్ణుని విగ్రహం బయటకు రాగా స్థానిక జలర్లు పర్యా టకులు ద్వారా విషయం తెలుసుకున్న చిన్నగంజాం మండల తహశీల్దార్ జీవి గుంట ప్రభాకరరావు హుటాహుటిన తన సిబ్బంది, పోలీసువారితో మోటుపల్లి సముద్ర తీరంలో బయటపడిన విగ్రహం వద్దకు చేరుకున్నారు. ఆ విగ్రహాన్ని పరిశీలించి సదరు విగ్రహాను చీరాల ఆర్‌డిఓ ఆదేశాల మేరకు ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం కనుపర్తి గ్రామంలోని పురావస్తుశాఖ వారికి భద్రత నిమిత్తం మోటుపల్లి గ్రామ రెవెన్యూ అధికారి పి.నాగరాజు ద్వారా అప్పగించామని తహశీల్దార్ ప్రభాకర్‌రావు తెలిపారు.

టీడీపీ కార్యకర్తలకు అపాయింట్‌మెంట్ ఆర్డర్లు

విశాలాంధ్ర - యద్దనపూడి : పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు క్యాంప్ ఆఫీస్ లో ఎమ్మెల్యే చేతుల మీదుగా నియోజకవర్గం పరిధిలో కొత్తగా ఎన్నిక కాబడిన ఇద్దరూ కార్య కర్తలు 8మంది సహాయకులకు అపాయిం ట్మెంట్ ఆర్డర్లు అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్చూరు ప్రాజెక్ట్ పరిధి లో ఒక కార్యకర్త ఆరుగురు సహా యకులు ఎన్నిక అయినారని, యద్దనపూడి మండల పరిధిలో యనమదల గ్రామం యనమదల మెయిన్ అంగన్వాడీ కేంద్రం, సూరవరపు పల్లె గ్రామం సూర వరపు పల్లె ఎస్సీ అంగన్వాడీ కేంద్రంలకు ఇద్దరు సహాయ కురాలు ఎంపికైనారన్నారు. ఈ కార్యక్రమం లో నల్లపనేని రంగయ్య చౌదరి, కనపర్తి నాగేశ్వరరావు, గుదే తారక రామారావు, కొరటాల వంశీకృష్ణ, కోయ సతీష్,వజ్జా సుబ్బ రామయ్య, సింగ్ చంద్ర శేఖర్ యద్దనపూడి ఐసిడిఎ సూపర్వైజర్ సిహెచ్ సుజాత, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

స్త్రీ శక్తి పథకం విజయోత్సవ ర్యాలీ

విశాలాంధ్ర - చీరాల : చీరాల మున్సిపల్ కార్యాలయం నుండి గడియార స్తంభం వరకు సూపర్ సిక్స్ సూపర్ హిట్ స్త్రీ శక్తి పథకం విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ లో మహిళలతో కలిసి తెలుగుదేశం పార్టీ అధి కార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్ పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం గడియార స్తంభం వద్ద ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య చిత్రపటాలకు పాలాభిషేకం చేసి హర్షాతిరే కాలు వ్యక్తం చేశారు. మహిళలు కోలాటం ఆడుతూ తమ ఆనందాన్ని వెలిబుచ్చారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ కూటమి ప్రభు త్వం 14 నెలలలోనే సూపర్ సిక్స్ పథకాలన్నింటినీ ప్రారం భించిందని నేతలు పేర్కొన్నారు. ఆగస్టు 15న ప్రారంభించిన స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణ పథకం విజయవంతంగా కొన సాగుతోందని తెలిపారు.ఈ పథకం మొదటి వారంలోనే కోటి 4 లక్షల మహిళలు ఉచిత ప్రయాణం చేయగా,వారికి రూ.41.22 కోట్లు ఆదా అయినట్లు వివరిం చారు. నిరుపేద మహిళలకు ఆర్థిక స్వావలం బన, సంపూర్ణ మహిళాసాధికారత సాధన దిశగా కూటమి ప్రభుత్వం ముందడుగు వేస్తోం దని నేతలు అన్నారు. ఈ కార్యక్రమంలో చీరాల మున్సిపల్ చైర్మన్ నించాల సాంబశివ రావు, వైస్ చైర్మన్ పొత్తూరి సుబ్బయ్య,ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన కార్యదర్శి గూడూరి శివరామ ప్రసాద్, ఆవుల అశోక్, దూగుపర్తి బాలకృష్ణ, సురగాని నరసింహారావు, కౌన్సి లర్లు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఏజెండాలోని అంశాలకు కౌన్సిల్ సభ్యుల ఆమోదం

విశాలాంధ్ర - రేపల్లె : మున్సిపల్ ఏజెండాలోని 33 అంశాలను కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు.శనివారం రేపల్లె మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం చైర్పర్సన్ కట్టమంగ సుబ్బారావు అధ్యక్షతన జరిగింది. ఎలాంటి చర్చ లేకుండానే ఏజెండా లోని అంశాలను ఆమోదించినట్లు వైస్ చైర్మన్ విశ్వనాథ్ గుప్తా సమావేశంలో తెలిపారు. పట్టణంలో వివిధ వార్డుల్లో పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు ఈ సమావేశంలో తీర్మా నం చేశారు. కౌన్సిల్లో 28 మంది కౌన్సిలర్లు ముగ్గురు కో-ఆప్షన్ సభ్యులు ఉన్నప్పటికీ సమావేశానికి తక్కువమంది హాజరయ్యారు.ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు విశ్వ నాథ్ గుప్త, గుజ్జర్లమూడి ప్రశాంత్ కుమార్, కమిషనర్ కే.సాంబశివరావు, డిఈ మధు సూదన్‌రావు, మేనేజర్ శివప్రసాద్, పారిశుధ్య శాఖ అధికారి రామచంద్రరావు,టౌన్ ప్లానింగ్ అధికారి గోవర్ధన్, ఆర్ఓ రత్నాంజలి, కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు. ఈ కౌన్సిల్ సమావేశం తూతూ మంత్రంగా ప్రతినెల జరగడంపై పట్టణ ప్రజలు పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు విమర్శిస్తున్నారు.

జాతీయ లోక్ అదాలత్ సద్వినియోగించుకోండి

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లె మండల న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ సీనియర్ సివిల్ జడ్జి ఎస్‌పిడి వెన్నెల అధ్యక్షతన శనివారం రేపల్లె న్యాయస్థానంలో జాతీయ లోక్ అదాలత్‌పై సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జడ్జి వెన్నెల మాట్లాడుతూ సెప్టెంబర్ 13 రెండవ శనివారం జరుగు జాతీయ లోక్ అదాలత్‌లో పరిష్కరించవలసిన కేసులను గురించి రెవెన్యూ, మున్సిపాలిటీ, బిఎస్ఎన్ఎల్, వివిధ బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించారు. సివిల్, క్రిమినల్, ఫ్రీ లిటిగేషన్, బిఎస్ఎన్ఎల్, బ్యాంకు పెండింగ్ కేసులపై న్యాయమూర్తి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వి.దివ్య సాయి శ్రీవాణి, ప్రభుత్వ న్యాయవాది జి.వెంకటేశ్వరరావు, పి.ఎన్.బి శర్మ, కె.నాగంజనేయులు, సంబంధిత న్యాయ వాదులు, బ్యాంకు, రెవెన్యూ, మున్సిపాలిటీ బిఎస్ఎన్ఎల్ అధికారులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాలపై విజిలెన్స్ అధికారుల దాడులు

విశాలాంధ్ర - సంతమాగులూరు : విజిలెన్స్ విభాగం డీజీ హరీష్ గుప్తా ఆదేశాల మేరకు గుం టూరు రీజనల్ విజిలెన్స్,ఎన్ఫోర్స్మెంట్ అధికారి డి.సూర్య శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో సంతమాగు లూరు మండల వ్యవసాయ అధికారి షేక్ సైదా, సిబ్బందితో కలిసి ఎరువుల దుకాణాలపై ఆకస్మికం గా దాడులు నిర్వహించారు. యూరియా ఎక్కువగా సప్లై అవుతున్న షాపులను గుర్తించారు. అక్కడ అందు బాటులో ఉన్న స్టాక్ వివరాలను పరిశీలించారు. అలాగే రైతాంగం నుంచి అధిక ధరలకు యూరియా అమ్మినట్లుగా ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవన్నారు. అలాగే నిల్వలు ఉండి కూడా రైతులు అడిగితే ఇవ్వ కుండా ఇబ్బంది పెడుతున్న వారి పట్ల కఠినంగా వ్యవ హరిస్తామని హెచ్చరించారు. ప్రతి షాపులో యూరి యా నిల్వలను రైతులకు తెలిసే విధంగా బోర్డులు ప్రదర్శించాలని సూచించారు.అనంతరం ఏల్చూరు లోని లక్ష్మీ నరసింహ ఫెర్టిలైజర్స్ షాపులో ఎరువుల నిల్వలలో వ్యత్యాసం ఉండటంతో పాటు ఓ ఫారమ్ లేకుండా వ్యాపారం చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనుమతులు లేని 5.89 ఎంటీఎస్ 126 బస్తాల భారత్ యూరియా (82 ఆ 45 కిలోలు), డీఏపీ (44 ఆ 50 కిలోలు) రూ.81,212 విలువ గల ఎరువులను స్వాధీన చేసుకున్నారు.వారిపై 6ఎ కేసు నమోదు చేశారు. ఇదే గ్రామంలో ఉన్న షిరిడి సాయి ఫెర్టిలైజర్స్ దుకాణం సైతం అనుమతి లేకుండా నడుపుతున్నట్లు గుర్తించారు. ఈ షాపులోనూ 6.40 ఎంటీఎస్,130 బస్తాల ఎరువుల ఐఈ గుజరాత్ యూరియా, (20 బ్యాగులు ఆ 45 కిలోలు) డీఏపీ (58 బ్యాగులు ఆ 50 కిలోలు), 20:20 (52 బ్యాగులుఆ50 కిలోలు) రూ.1,56,720 విలువైన ఎరువులకు స్టాప్ సేల్ నోటీసులను ఇచ్చారు. ఈ తనిఖీలలో విజిలెన్స్ ఎన్ఫోర్స్‌మెంట్ ఇన్స్పెక్టర్ కె.చంద్రశేఖర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు మున్సిపల్ కౌన్సిల్ ఆమోదం

విశాలాంధ్ర - అద్దంకి : అద్దంకి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం చైర్పర్సన్ ఎస్తేరమ్మ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశహాలులో శనివారం జరిగింది. సమావేశంలో అద్దంకి పట్టణంలో చేపట్టవలసిన అభివృద్ధి పనులకు సంబంధించి ఎజెం డాలో పొందుపరచిన అంశాలను అర్జున్‌రావు చదివి వినిపించారు. సభ్యులు అభ్యంతరం చెప్పకపోవడంతో ఏజెండాలోని అంశాలన్నీ ఏకగ్రీవంగా కౌన్సిల్ ఆమోదించినట్లు చైర్‌పర్సన్ ప్రకటించారు. మున్సిపల్ మేనేజర్ శ్రీదేవి, కౌన్సిలర్లు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

విజయలక్ష్మికి పూర్వ విద్యార్థుల సత్కారం

విశాలాంధ్ర - సంత మాగులూరు : ఏల్చూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు పల్లెపోగు విజయ లక్ష్మి ఈనెల 31న ఉద్యోగ విరమణ చేయనున్నారు. శనివారం పూర్వ విద్యార్థులు (1996లో ఐదవ తరగతి) ఆధ్వర్యం లో జడ్పీ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో విజయలక్ష్మికి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ తమకు అక్షర జ్ఞానం ప్రసాదించి,ఉన్నతికి కారకు లైన మిమ్మల్ని సత్కరించుకోవడం గౌరవంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు.మీ భావి జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని ఆమె శిష్యులు ఆకాంక్షించారు. అనంతరం సన్మాన గ్రహీత హెచ్ఎం విజయలక్ష్మి మాట్లాడుతూ 24 ఏళ్ల క్రితం నాదగ్గర చదువుకున్నామని గుర్తు పెట్టుకుని, నాడు గురుతర బాధ్యతగా తనను సత్కరించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఇంతకన్నా ఓ ఉపా ధ్యాయుడికి ఏమి కావాలని ఆనందం వెలిబుచ్చారు. ఈకార్యక్రమంలో బలపునూరి సుబ్బారెడ్డి, బీర్నీడి విక్టర్ జాషువా, కొలిశెట్టి సురేష్, వినుకొండ శరత్‌బాబు, కుంచాల కళ్యాణ్, ఎస్కే నాసర్ వలి, బూదాల ఏసుదాసు, ఎస్. నాగూర్ సిద్దిక్, ఎస్కే మస్తాన్ వలి, అన్నలూరి గంగాధర్, నాగమల్లి బాల కృష్ణ, పోలెబోయిన కోటేశ్వరరావు, వల్లెం లక్ష్మయ్య, ఇసుకపల్లి దావీదు, పూనూరి నాగార్జున రెడ్డి, సిరిపురపు వెంకటరెడ్డి, సన్నెగంటి ఆంజనేయులు పాల్గొన్నారు.

3న 'సూపర్ సిక్స్ సూపర్‌హిట్' సదస్సు

ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు

విశాలాంధ్ర - వేమూరు : సూపర్ సిక్స్ పథకాల్లో భాగమైన స్త్రీ శక్తి పథకం అమలుతో సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయిందని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు తెలియజేశారు.శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయము మీటింగ్ హాల్లో మండల సమైక్య అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ వచ్చే నెల మూడో తేదీన నియోజకవర్గ కేంద్రం వేమూరులో స్త్రీ శక్తి పథకం విజయోత్సవ సభ జరుగుతుందన్నారు.అందుకు నియోజకవర్గంలోని మండలాల నుంచి డ్వాక్రా మహిళలను తీసుకువచ్చి సదస్సును విజయవంతం చేయాలని మండల సమాఖ్య అధికారులకు సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలలో ఇప్పటికే ఐదు పథకాలను అమలు చేశారని గుర్తు చేశారు.పథకాలు ఎక్కువగా మహిళ లకు అందించే విషయంలో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంద న్నారు. ఎన్నికల హామీల్లో లేని పథ కాలను కూడా అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేన న్నారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ పూర్ణ కుమారి మాట్లాడుతూ వికలాంగ పెన్షన్ల తొలగింపు విష యంలో కొందరు ప్రభుత్వంపై తప్పుడు ప్రచా రం చేస్తున్నారని అర్హులందరికీ పెన్షన్ అందిస్తారని అన ర్హులను మాత్రమే తొలగిస్తారనేది ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు.ఈ సందర్భంగా వచ్చే నెల 3నజరిగే విజయోత్సవ సదస్సుపై ఎమ్మెల్యే చర్చించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ గొట్టిపాటి పూర్ణకుమారి,టిడిపి నాయ కులు జొన్నలగడ్డ విజయబాబు, మైనేని మురళీ కృష్ణ, గాజుల వెంకటసుబ్బయ్య, శివారెడ్డి, వేమూ రు సొసైటీ అధ్యక్షులు ఊస రాజేష్, మండలాల ఏపీఎంలు, సీసీలు, మహిళా ప్రతినిధులు ఉన్నారు.

నాడు చీకటి రోడ్డు..నేడు వెలుగుల రోడ్డు

విశాలాంధ్ర - బల్లికురవ : మండలం లోని సూరేపల్లి గ్రామంలో బీసీ కాలనీకి చెందిన 30 కుటుంబాలకు విద్యుత్ లైన్లు లేకపోవడంతో సుమారు 500 మీటర్ల నుంచి గృహాలకు విద్యుత్ లైన్ ద్వారా గృహాలకు విద్యుత్ ఉపయోగిం చుకునేవారు. ఈ సమస్యను ఐటిడిపి యువ నాయకుడు రావులపల్లి వంశీ యాదవ్ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ దృష్టికి తీసుకొని వెళ్లగా వెంటనే స్పందించిన విద్యుత్ అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో బీసీ కాలనీ బజారుకు విద్యుత్ స్తంభాలుతో పాటు విద్యుత్ కలెక్షన్లు ఇచ్చారు. నాడు చీకటిలో నడిచిన వారు నేడు విద్యుత్ కాంతులతో ఉన్న బీసీ కాలనీ బజారును చూసి ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

ఘనంగా ప్రెషర్స్‌డే వేడుకలు

విశాలాంధ్ర - చీరాల : సెయింట్ మార్క్స్ లూథరన్ జూనియర్ కళాశాలలో శనివారం ప్రెషర్స్ డే వేడుకలు ఉత్సాహంగా జరిగాయి. నూతన విద్యార్థులను సీనియర్లు ఆహ్వానిస్తూ వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేశారు.ఈ కార్యక్రమానికి కళాశాల కరస్పాండెంట్ శీలం విద్యాసాగరరావు, ప్రిన్సిపాల్ గారపాటి పుష్పరాజు ఆధ్వర్యం వహించారు. రిటైర్డ్ లైబ్రేరియన్ పుల్ల గూర జయశీలరావు, రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఎజ్రా, రిటైర్డ్ పిడి డేటా విద్యాసాగర్, రికార్డ్ అసిస్టెంట్ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు. వేడుకల్లో భాగంగా సెయింట్ మార్క్స్ సెంటీనరీ లూథరన్ చర్చ్ సంఘ కాపరి పిల్లి దేవదాసు వాక్య పరిచర్యను అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు సీనియర్లు, జూనియర్లు మధ్య స్నేహభావాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ గార పాటి పుష్పరాజు మాట్లాడుతూ విద్య అనేది కేవలం పాఠ్యాంశాలకు మాత్రమే పరిమితం కాకుండా, వ్యక్తిత్వ వికాసానికి కూడా దోహదం చేస్తుందని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు సాంస్కృతిక, సామాజిక కార్యకలాపాల్లో కూడా ముందుండాలని సూచించారు. విద్యార్థులు నృత్యాలు, పాటలు, నాటికలతో సందడి చేశారు .సీనియర్లు, జూనియర్లు కలిసి వినోదాత్మక ఆటలతో ముచ్చటించారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు షిఫోరా, మంజుల, సుమ, చినపాప, షీలా, గాస్పర్, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర - నిజాంపట్నం : రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని నిజాంపట్నం జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య అన్నారు. మం డలంలోని ఆముదాలపల్లి రైతు సేవా కేంద్రంలో శనివారం యూరియా పంపిణీని ఆయన ప్రారంభించి రైతు లకు యూరియా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్,టీడీపీ నేత అనగాని శివ ప్రసాద్‌ల చొరవతో మండలంలో ఎరువుల కొరత లేకుండా నిజాంపట్నం, కూచినపూడి పీఏసీఎస్‌లలో అలాగే గ్రామాలలోని రైతు సేవా కేంద్రాల్లో రైతులకు సరిపడ ఎరువులను తెప్పించి సిద్ధంగా ఉంచినట్లు చెప్పారు.కావున ఎరువుల విషయంలో రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేద న్నారు. రైతులు తమ అవసరం మేరకే ఎరువులను తీసుకువెళ్లాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల తెలుగు యువత అధ్యక్షుడు పందరబోయిన శ్రీనివాసరావు, సర్పంచ్ నర్రా కృష్ణ, కన్నేటి శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖ సిబ్బంది నాగమణి, నాగరాణి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : బాల్య వివాహాలు,మైనర్ పిల్లలు గర్భం ధరించడం ద్వారా జరిగే నష్టాల గురించి బాపట్ల మండల న్యాయ సేవాధికార కమిటీ ప్యానల్ లాయర్ దగ్గుమల్లి కిరణ్ కుమార్ అవగా హన కార్యక్రమం నిర్వహించారు. మైనర్లకి బాల్య వివాహాలు పట్ల ఎదురయ్యే చట్టపరమైన సమస్యల గురించి బాపట్ల మండల లీగల్ సెల్ అథారిటీ చైర్మన్ కే.శ్యాంబాబు ఆదేశాల మేరకు పట్టణంలోని పాడిసన్ పేట గ్రామసచివాలయం లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల న్యాయ సేవ అధికార సంస్థ ప్యానల్ లాయర్లు దగ్గుమల్లి కిరణ్ కుమార్, కంచర్ల రవిబాబు, భీమా లీలా కృష్ణ, చట్టాల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్య క్రమంలో ప్యారలీగల్ వాలంటర్లు ఎస్.సామ్యూల్ జాన్సన్, తదితరులు పాల్గొన్నారు.

ఏల్చూరులో సాధారణ సమావేశం

విశాలాంధ్ర - సంతమాగులూరు : ఏల్చూరు పంచాయతీ అభివృద్ధి పనులపై సాధారణ సమావేశాన్ని సర్పంచ్ మందా సూరిబాబు అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా కార్యదర్శి పూర్ణచంద్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో గ్రామంలో తలపెట్టిన శానిటేషన్, సీజనల్ వ్యాధులు రాకుం డా చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. అలాగే ఇంటింటికి స్వామిత్వ సర్వే లక్ష్యాలు ఏమేరకు సాధించారని సచివాలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్ర మంలో మండల టీడీపీ నేతలు దుద్దేల చిన్న గాలెయ్య, పీఎస్‌లు రత్నకుమారి, ప్రసన్న కుమారి తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు నూతన వస్త్రాలు పంపిణీ

విశాలాంధ్ర - రేపల్లె : వినాయక చవితి పండుగ వేడుకలను పురస్క రించుకుని రోటరీ క్లబ్ ఆఫ్ రేపల్లె రూరల్ వారి ఆధ్వర్యంలో శనివారం ముక్కామల క్లాత్ షోరూం వారి వితరణతో నిరుపేదలకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముక్కామల షోరూం బ్రదర్స్‌ను రోటరీ క్లబ్ ఆఫ్ రేపల్లె రూరల్ ప్రతినిధులు అభినందించారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు జివిఎస్ శ్రీనివాసరావు,కార్యదర్శి ఆర్కే రామకృష్ణ, సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ చైర్మన్ మాదాల మోహన్‌లాల్ సక్సేన, వేపూరి సాయప్రసాద్, బాపారావు, కే.నాగమల్లేశ్వరరావు, బుచ్చిరావు తదితరులు పాల్గొన్నారు.

మార్టూరులో అన్న క్యాంటీన్‌కు శంకుస్థాపన

విశాలాంధ్ర - మార్టూరు : నిరుపేదల ఆకలి తీర్చేందుకే కూటమి ప్రభుత్వం అన్న క్యాంటీ న్లను ఏర్పాటు చేస్తుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. మార్టూరులో అన్న క్యాంటీన్ నిర్మాణానికి ఎమ్మెల్యే ఏలూరి శనివారం శంకుస్థాపన చేశారు. రూ. 60 లక్ష లతో అన్న క్యాంటీన్ నిర్మాణం చేపడుతున్నట్లు ఎమ్మెల్యే ఏలూరి వెల్లడించారు. నిరు పేదలకు పట్టెడన్నం పెట్టడమే లక్ష్యంగా కూటమి ప్రభు త్వం అన్ని నియోజకవర్గాలలో క్యాంటీన్లో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.నిరుపేదలకు నాణ్యమైన మంచి భోజనం అందించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. పేదల ఆకలి తీర్చేందుకు ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్లపై వైసీపీ ప్రభుత్వం విషం చిమ్మిందన్నారు. చంద్రన్న పాలనలో పేదలు సంతోషంగా భోజనం చేస్తున్నారని పేర్కొన్నారు.

చందోలు జడ్పీ హైస్కూల్లో కాంప్లెక్స్ సమావేశం

విశాలాంధ్ర - పిట్టలవాని పాలెం : మండలంలోని చందోలు జడ్పీ హైస్కూల్‌లో శనివారం మండల విద్యాశాఖ అధికారి-1 ఎస్.శివ బాబు అధ్యక్షతన స్కూల్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో విద్యార్థుల విద్య ప్రమాణాల నాణ్యతను మెరుగుపరచ డానికి, నూతన విద్య బోధన పద్ధ తులు, పాఠశాల అభివృద్ధి, సాంకేతికత వినియోగం తదితర అంశాలపై చర్చించారు. నూతన బోధనా పద్ధతులను మెరుగు పరుచు కోవడానికి స్కూల్ కాంప్లెక్స్ సమావేశం ఎంతో ఉప యోగపడుతుందని ఎంఈఓ చెప్పారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కె.బులెమ్మ, పలు పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు సీఆర్పీలు పాల్గొన్నారు.

మండల కో-ఆప్షన్ సభ్యుడు సువర్ణరాజు మృతి

విశాలాంధ్ర - వేమూరు : వేమూరు మండల కో-ఆప్షన్ సభ్యులు,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తల తోటి సువర్ణ రాజు(64) శని వారం

అనారోగ్యంతో మృతి చెందారు. ఆయనకు భార్య ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఇటీవల అనా రోగ్య కారణాలతో భార్య మృతి చెందింది.గత మం డల పరిషత్ ఎన్నికల్లో వేమూరు మండల పరిషత్ కు కో-ఆప్షన్ సభ్యులుగా సువర్ణరాజు నియమితుల య్యారు. తొలి నుంచి క్రియాశీల రాజకీయాల్లో చురుకుగా పాల్గొనే సువర్ణరాజు అనారోగ్య కారణా లతో మృతి చెందడం పట్ల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వేమూరు నియోజకవర్గ ఇన్చార్జి వరుకుటి అశోక్ బాబు, ఎంపీపీ యల్లమాటి మోహనరావు,పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కోగంటి లవకుమార్ పలువురు పార్టీ నాయకులు సువర్ణ రాజు మృతి పట్ల తమ ప్రగాఢ సంతాపం వెలిబుచ్చారు.

పురుగు మందుల దుకాణాలు తనిఖీ చేసిన ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు

విశాలాంధ్ర- కొనకన మిట్ల : మండలంలోని చౌటుపల్లి గ్రామంలో వెంకట సాయినాథ్ ఫర్టిలైజర్స్, ట్రేడర్స్ వెంకటేశ్వర ట్రేడర్స్ ఎరువులు పురుగుమందుల దుకాణాలను ఎన్ఫోర్స్మెంట్ అధికారులు సీఐ రాఘవరావు శివ నాగ ప్రసాద్ కే ప్రకాష్ రావులు శని వారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎరువులు పురుగుమందులను ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని సకాలంలో రైతులకు ఎరువులు అందించాలన్నారు. ఎప్పటికప్పుడు రికార్డులను అప్డేట్ చేసుకొని అమ్మిన బిల్లులను రైతులకు తప్పకుండా ఇవ్వాలన్నారు. వ్యవసాయ అధికారి కే ప్రకాష్ రావు మాట్లాడుతూ ఎరువులు పురుగుమందులను అధిక ధరలకు విక్రయిస్తే వారిపై క్రిమినల్ కేసు నమోదు చేసి వారి లైసెన్సులు రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. వీరితో పాటు ఏఈఓ లు ఆ గ్రామ వ్యవసాయ సహాయకులు దుకాణాల యజమానుదారులు పాల్గొన్నారు.

విద్యార్థి సమగ్ర అభివృద్ధే ఉపాధ్యాయుల లక్ష్యం : ఎంఈవో

విశాలాంధ్ర - కంభం : విద్యార్థుల సమగ్ర అభివృద్ధే ఉపాధ్యాయుల ప్రధాన లక్ష్యంగా ఉండాలని ఎంఈవో అబ్దుల్ సత్తార్ అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2వ క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా క్లస్టర్ పరిధిలోని పాఠశాల విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు, సి,డి గ్రేడ్ విద్యార్థుల రెమెడియల్ శిక్షణ, ఉపాధ్యాయుల బోధనా పద్ధతులు,ఫార్మేటివ్-1పరీక్షల మూల్యాంకనం, సిలబస్, డ్రాపౌట్ విద్యార్థుల కారణాలను చర్చించారు. ఎంఈవో మాట్లాడుతూ ఉపాధ్యాయులు నూతన విషయాలను తెలుసుకోవడం ద్వారా క్లస్టర్ సమావేశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సిఆర్పీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రమాద భరితంగా గుండ్లకమ్మవాగు

విశాలాంధ్ర - గిద్దలూరు : ప్రతి శనివారం నల్లమలలో వెలిసిన నెమలిగుల రంగనాయక స్వామిని దర్శించుకునేందుకు వస్తున్న భక్తు లకు ప్రమాదభరితంగా సాగుతున్న నీరు ఇబ్బందికరంగా ఉండడంతో పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టి స్వామివారిని దర్శించుకుని పూజలు చేసేందుకు అవకాశం ఏర్పడింది. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు నల్లమల్ల నుండి నెమలిగుల రంగనాయక స్వామి పాదాల చెంత మొదలైన గుండ్లకమ్మ నీటి ప్రవాహం భారీగా ప్రవహిం చడంతో రంగనాయకుని దర్శించుకోవాలని భక్తుల ఆశ నిరాశగా మారింది. నీరు ప్రమాదభరితంగా పారుతుండడంతో రాచర్ల ఎస్సై పీకోటి ఈశ్వరరావు ఎస్ఐ ఆదిశేషయ్య నెమలిగుండ్ల రంగనాయక స్వామి ఈవో మల్లవరపు నాగయ్య సిబ్బంది కలిసి ట్రాక్టర్లు ఏర్పాటు చేసి గుండ్ల కమ్మ నీటి పరవాహాన్ని దాటించి స్వామివారికి పూజలు చేసేందుకు ఏర్పాట్లు చేశారు. సుగర్ ప్రాంతాల నుంచి వచ్చిన తమకు స్వామివారిని దర్శించుకోలేక పోతామని భావన ఏర్పడిందని పోలీసులు దేవస్థానం కమిటీ సిబ్బంది చేసిన ఏర్పాట్లు వల్ల పూజలు చేసుకోగలిగామని భక్తులు హర్షం వ్యక్తం చేశారు.

విద్యాభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

విశాలాంధ్ర-సి ఎస్ పురం : మండలంలోని శీలంవారిపల్లె గ్రామంలో రెండు కోట్ల రూపాయల వ్యయంతో కదిరి వెంకట నరసయ్య లక్ష్మమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ కళాశాల ఆవరణలో నిర్మించిన కేజీబీవీ టైప్-4 బాలికల వసతిగృహాన్ని అలాగే మండల కేంద్రమైన సిఎస్పురంలో కేజీబీవీ వద్ద ఇంటర్మీడియట్ విద్యార్థినుల కోసం 1.25 కోట్ల రూపాయలతో నిర్మించిన అదనపు తరగతి గదులను శనివారం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి అన్నారు విద్యా రంగం అభివృద్ధి పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉందని, గ్రామీణ ప్రాంతాల్లో బాలికల విద్యాభ్యాసానికి అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. విద్యార్థినులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు, ప్రకాశం జిల్లా షీప్ సొసైటీ అధ్యక్షుడు తోడేటి గోపి, జిసిడిఓ హేమలత, ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్య , విద్యాశాఖా ధికారులు జె ప్రసాదరావు, రాజాల కొండారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. ప్రసాద్, కేజీబీవీ ప్రిన్సిపాల్ షేక్ రేష్మ, మండల టిడిపి నాయకులు బొబ్బూరి రమేష్, యన్ సి మాల కొండయ్య, రిటైర్డ్ స్పెషల్ కలెక్టర్ పిడుగు బాబురావు, సింగిల్ విండో అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి,శ్రీ నారాయణస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ పాముల పాటి మాధవ్ ప్రసాద్ టౌన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తోట చిన్న బత్తుల వెంకటాద్రి, గ్రామ పార్టీ అధ్యక్షులు అమడసాని బాలకేశవరెడ్డి, నీటి సంఘం అధ్యక్షులుదొనపాటి మోహన్ రెడ్డి, తోట వెంకటేశ్వర్లు క్లస్టర్ ఇంచార్జి షేక్ రజ్జాక్ బాషా, చావా సుబ్బయ్య, కోనంగి వెంకట కొండయ్య, పావలి తిరుపతయ్య పాఠశాలల ఉపాధ్యాయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రత్తి దిగుమతి సుంకం తగ్గింపు జీవోను ఉపసంహరించాలి

విశాలాంధ్ర - బేస్తవారి పేట : ప్రత్తి దిగుమతి సుంకం తగ్గింపు జీవోను వెంటనే ఉపసంహరించాలని ప్రకాశం జిల్లా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కార్య దర్శి కె. వీరారెడ్డి డిమాండ్ చేశారు. మండలంలోని మోక్షగుండం గ్రామంలో శనివారం ఏర్పాటు చేసిన రైతు సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 1న జరిగే రైతు కోర్కెల దినోత్సవం సందర్భంగా గ్రామ గ్రామాన రైతు జెండాలను ఆవిష్కరించి జయప్రదం చేయాలని ఆయన కోరారు. భారత ప్రభుత్వం విదేశాల నుండి దిగుమతి చేసుకునే పత్తిపై 11 శాతం దిగుమతి సుంకాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తూ జీవో ఇవ్వడం వల్ల అమె రికాలో ఉత్పత్తి అయిన పత్తి అతి తక్కువ ధరకు వస్తుందని ఆయన తెలిపారు. ఆ దేశంలో వ్యవసాయ సబ్సిడీలు ఎక్కువగా ఇవ్వటం వల్ల పత్తి అతి తక్కువ ధరకు వస్తుందని, మనదేశంలోని కంపెనీలన్నీ ఏడాదికి అవసరమైన పత్తిని దిగుమతి చేసుకొని నిల్వ చేసుకుంటాయన్నారు. అందువల్ల మన పత్తి కొనుగోలు చేయలేని ఫలితంగా రైతులు నష్టపోతారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జీవో ఉపసం హరించి పత్తికి సి 2o50 ప్రకారం క్వింటాకు రూ. 10,075 రూపాయలు మద్దతు ధర ప్రకటించాలని గ్రామ గ్రామాన తీర్మానం చేసి ప్రధానమంత్రి కి పంపించాలని సూచించారు. సెప్టెంబర్ 1న రైతులు అధిక సంఖ్యలో మార్కాపురం తరలి రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి పుల్లయ్య, గ్రామ మాజీ సర్పంచ్ తమ్మినేని పెద్దిరెడ్డి, ఆవుల కోటారెడ్డి, నియోజకవర్గ సీపీఐ నాయకులు ఊరు మార్పు జోసెఫ్, ఆర్ యోగయ్య, రైతులు పాల్గొన్నారు.

గణేష్ నిమజ్జనాన్ని అడ్డుకొని దళితులపై దౌర్జన్యం చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - పామూరు : మండలంలోని తూర్పు కట్ట కింద పల్లిలో గణేష్ నిమజ్జనాన్ని అడ్డుకొని దళితులను కులం పేరుతో దూసించిన వారిపై చర్యలు తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కొమ్మలపాటి మాల్యాద్రి డిమాండ్ చేశారు. తూర్పు కట్టకిందపల్లి ఎస్సీ పాలెంలో దళితులు గణేష్ నిమజ్జనానికి బొట్ల గూడూరుకు వెళుతున్న సమయంలో ఊరేగింపుగా తీసుకు వెళుతున్న సందర్భంగా బాణాసంచి కాలుస్తూ అంబేద్కర్ పాటలు తో ఉండగా అదే గ్రామానికి చెందిన పలువురు వ్యక్తులు ట్రాక్టర్ ను అడ్డుకొని అంబేద్కర్ పాటలు, టపాసులు మా దగ్గర కాలుస్తారా అంటూ కులం పేరుతో దూసించారు. దళితులు ను బెదిరించి భయాందోళనలు కు గురి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయం పై పోలీసులు కు పిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంగయ్య నాగేశ్వరరావు ఎం రాజు గురవయ్య శివరాములు శ్రీనివాసులు రమేష్ రవికుమార్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ పథకాల అమలులో కూటమి ప్రభుత్వం విఫలం

విశాలాంధ్ర-సి ఎస్ పురం : ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో భాగంగా సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని మాజీ ఎమ్మెల్యే విశాఖ పట్నం పార్లమెంట్ వైసీపీ పరిశీలకులు కదిరి బాబురావు అన్నారు. శనివారం విశాఖపట్నంలో తూర్పు నియోజకవర్గం 13వ వార్డులో నియోజకవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావు ఆధ్వర్యంలో బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటా తిరిగి గత వైసిపి ప్రభుత్వం అమలు చేసిన పథకాలు వివరిస్తూ ప్రస్తుత కూటమి ప్రభుత్వం అమలు చేయని పథకాలు ,వైఫల్యాల గురుంచి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసీపీ పాలనలో జగనన్న ఎన్నో సంక్షేమ పథకాలను కుల మతాలకు రాజకీయాలకు పార్టీలకు అతీతంగా అమలు చేశారన్నారు. శ్రీ శక్తి ఉచిత బస్సు తగినన్ని బస్సులు లేక తొక్కిసలాట జరిగి మహిళలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. అన్నదాత సుఖీభవ,తల్లికి వందనం పథకాలు అందరికీ ఇవ్వడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందన్నారు. సుపరిపాలన సాగాలంటే వైసీపీని ఆదరించాలని కోరారు. అనంతరం విశాఖపట్నం ఉత్తర నియోజకవర్గం మహిళా విభాగం సమావేశం లో కదిరి బాబురావు పాల్గొని పార్టీ బలోపేతానికి దిశానిర్దేశం చేశారు .ఈ కార్యక్రమంలో విశాఖపట్నం వైసీపీ అధ్యక్షులు కెకె రాజు ,వాలంటీర్ వింగ్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ పి శ్రీనివాసరెడ్డి ,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు శివరామ కృష్ణ ,జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు పేడాడ రమణ కుమారి ,కార్పొరేటర్లు పద్మారెడ్డి ,శశికళ 13 వ వార్డు అధ్యక్షులు సత్యాల వెంకట్ ,మహిళా అధ్యక్షురాలు శిరీష తదితరులు పాల్గొన్నారు.

నరసింహారావు చిత్రపటానికి నివాళులు

విశాలాంధ్ర - నాగులుప్పలపాడు : బాపట్ల పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్య క్షులు తిరుమల శెట్టి శ్రీనివాసరావు తండ్రి తిరుమల శెట్టి నరసింహారావు అనా రోగ్యంతో మృతి చెందారు. శని వారం వారి దిశదినకర్మ కార్యక్రమం ఉప్పుగుండూరు వారి స్వగృహంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంత నూతల పాడు నియోజకవర్గ శాసనసభ్యులు విజయ్ కుమార్, వేమూరు శాసన సభ్యులు నియోజకవర్గం నక్క ఆనంద్ బాబు , బాపట్ల పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు. బాపల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ రాజశేఖర్ బాబు, పాల్గొని నరసింహారావు చిత్రపటానికి పూలమా లలు వేసి నివాళు లర్పించి, కుటుం బ సభ్యులను పరామర్శిం చా రు. టిడిపి మండల అధ్యక్షులు మనోజ్ కుమార్, టిడిపి సీనియర్ నాయకులు లక్ష్మి వరప్రసాద్, టీడీపీ నాయ కులు కార్యకర్తలు హాజరయ్యారు.

WANTED STAFF
Wanted Ex. Servicemen at Reddypalem Toll plaza.contact
Y.MEENAKSHI
Kurnool Dist.
cell : 9491449827

చైతన్యంతోనే న్యాయం

విశాలాంధ్ర - గిద్దలూరు : సామాజిక చైతన్యముతోనే న్యాయం జరుగుతుందని జిల్లా జడ్జి ఏ భారతి అన్నారు. గిద్దలూరు మండలంలోని కిష్టం శెట్టిపల్లి దగ్గర ఉన్న తండాలో న్యాయ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు గిరిజనులు వారికి జరుగుతున్న అన్యాయాలు వారిలో నిగూఢంగా ఉండిపోయిన అజ్ఞానమే న్యాయమైన కూడా ఓటమిని చూడాల్సిన పరిస్థితి ఉంటుందన్నారు. చట్టాల పైన అవగాహన కల్పించుకోవడం కోసం చదువు ఒకటే మార్గం అని అన్నారు. విజ్ఞానాన్ని సంపాదించుకుంటే భవిష్యత్తు అభివృద్ధి పైన దృష్టి మళ్ళీ అవకాశాలు అందిపుచ్చుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిడి లక్ష్మీ నాయక్ జడ్జిలు భరత్ చంద్ర, ఓంకార్ న్యాయవాదులు ప్రజాప్రతినిధులు గిరిజనులు పాల్గొన్నారు.

పెండింగ్ కేసులను పరిష్కరించాలి : ఎస్పీ

విశాలాంధ్ర-పెద్దారవీడు : కేసులపై నిర్లక్ష్యం చేయకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా ఎస్పీ దామోదర్ అన్నారు. పెద్దారవీడు మండలం పోలీస్ స్టేషన్ ను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్టేషన్ లో వివిధ రికార్డులను పరిశీలించిన అనంతరం కేసు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ మహిళా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. స్టేషన్ పరిధిలో రోడ్డు యాక్సిడెంట్లు తగ్గించడానికి ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. డ్రోన్స్ ఉపయోగించి అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్టు వేసే విధంగా డ్రోన్ పోలీసింగ్ చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.పోలీస్ సిబ్బంది క్రమశిక్షణ వృత్తిపట్ల నిబద్ధత అంకితభావంతో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని పెద్దారవీడు ఎస్ఐ సాంబశివయ్య తెలియజేశారు.. పెద్దారవీడు పోలీస్ స్టేషన్ స్థితిగతులు సిబ్బంది పనితీరు క్షేత్రస్థాయిలో ఎస్పీ ఏఆర్ దామోదర్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈయన వెంట డి.ఎస్.పి నాగరాజు సీఐ సుబ్బారావు సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయురాలు సౌజన్య కృషి అభినందనీయం

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : విద్యార్థుల విద్యాభివృద్ధికి ఉపాధ్యాయురాలు యాతం సౌజన్య చేస్తున్న కృషి అభినందనీయమని సమగ్ర శిక్ష ఎస్పీడి శ్రీనివాసరావు అన్నారు. సర్వ శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో విజయవాడలోని ఎస్ఎస్ఏఎస్ఎల్‌టి ఆఫీస్‌లో సమగ్ర శిక్షణ ఇన్నిటిటివ్స్ బెస్ట్ ప్రాక్టీసెస్ అండ్ డిజిటల్ కంటెంట్ సంబంధించి వర్క్ షాప్ రివ్యూ సమావేశం శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు సులభరీతిలో ఆధునిక పద్ధతులలో విద్య పట్ల ఆసక్తి కలిగించే విధంగా వివిధ వినూత్న పద్ధతులలో విద్యను బోధించడం గొప్ప విషయం అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఎంపిక చేయబడ్డ 41 మంది బెస్ట్ ఉపాధ్యాయులలో బాపట్ల జిల్లా నుంచి బాపట్ల మండలం వెదుళ్ళపల్లి ,వృక్షనగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్టేట్ రిసోర్స్ పర్సన్,మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాతం సౌజన్య ఎంపికయ్యారన్నారు. ఎంపికైన సౌజన్యను ఎస్పీడి శ్రీనివాసరావు ఆమెకి ప్రశంసా పత్రం,బహుమతి అందించి సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఎస్.ఏ.ఎమ్.ఒ అడిషనల్ డైరెక్టర్ నాగేశ్వరరావు, సమగ్ర శిక్ష లెక్చరర్ సతీష్‌రెడ్డి, పి.ఆర్.ఓ కమిటీ సభ్యులు మధుసూదన్‌రావు, దుర్గా వరప్రసాద్,అస్మిత,ఇస్మాయిల్ పాల్గొన్నారు.

పొగాకుకు ప్రత్యామ్నాయ పంటల సాగు మేలు

విశాలాంధ్ర - మార్టూరు : ప్రభుత్వం పొగాకు పంటను నిషేధిం చినందున రైతులు ప్రత్యామ్నాయంగా పత్తి, మొక్కజొన్న, అపరాల వంటి ప్రత్యామ్నాయ పంటల సాగు చేయటం మేలని గుంటూరు లాంఫారం శాస్త్ర వేత్త ఎల్.రాజేష్ చౌదరి అన్నారు. మండలంలోని రాజుపాలెం గ్రామంలో ప్రకాశం జిల్లా ఆత్మ వారి సౌజన్యంతో రైతులకు నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు.పొగాకు పంట సాగువలన భూసారం లోపించడమే కాక గిట్టుబాటు ధరలు లేనందున పొగాకు సాగు విరమించు కోవాలని తెలిపారు. ఏడిఏ సుదర్శనరాజు మాట్లాడుతూ పొగాకు ప్రత్యామ్నాయంగా వాణిజ్య పంట అయిన పత్తి సాగు రైతుకు ప్రయోజనకరంగా ఉంటుం దని తెలిపారు. ఏవో లావణ్య మాట్లాడుతూ ప్రతి పంట చుట్టూ రెండు వరుసల జొన్న,సజ్జ లేదా మొక్కజొన్న పంటలను దడి పంటలుగా సాగు చేయ టం వలన పురుగులు తెగుళ్ల బారి నుండి పంటను రక్షించుకునే అవకాశం ఉందని తెలిపారు.

మహిళా సాధికారితే సీఎం చంద్రబాబు లక్ష్యం

- ఏడాదిలోనే మహిళలకు అద్భుత పథకాలు
- బాబు సూపర్ సిక్స్‌తో మహిళల అభ్యున్నతి
- స్త్రీ శక్తి విజయోత్సవ సభలో ఎమ్మెల్యే

విశాలాంధ్ర -మార్టూరు : మహిళా సాధికారితే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అడుగులు వేస్తున్నారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే మహిళలకు అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టిందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. శనివారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో స్త్రీ శక్తి విజయోత్సవ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మహిళలను ఉద్దేశించి ప్రసంగించారు.మహిళలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడంలో ముందుండే వ్యక్తి సీఎం చంద్రబాబు అన్నారు. మహిళలకు అవకాశాలు ఇస్తే అద్భుతాలు చేస్తారని నమ్మిన వ్యక్తి చంద్రబాబు అన్నారు. రైతులను పొగాకు కంపెనీలు మోసం చేశాయని, ప్రభుత్వాన్ని ఒపించి రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వమే పొగాకు కొనుగోలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఐటిసి కంపెనీ మాత్రం రైతులకు హామీ ఇచ్చిన ప్రకారం చెప్పిన రేటుకు కొనుగోలు చేస్తున్నారని రైతాంగ పక్షాన ఐటీసీ కంపెనీ ధన్యవాదాలు తెలిపారు. మహిళ సాధికారత,మహిళా స్వావలంబనను దృష్టిలో ఉంచుకొనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి మహిళల అభ్యున్నతికి పెద్ద పీట వేశారన్నారు. మంత్రి నారా లోకేష్ ప్రతిపాదించిన నా తెలుగు కుటుంబంలో భాగమైన స్త్రీ శక్తి విధానాన్నే సూపర్ సిక్స్ పథకం ద్వారా కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మహిళలు, యువత, ట్రాన్స్‌జెండర్లకు ఆర్టీసీ బస్సుల్లో ఆగస్టు 15 నుంచి ఉచిత ప్రయాణాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారని గుర్తు చేశారు.మొత్తం 100 శాతం ఉన్న ఏపీఎస్‌ఆర్టీసీ బస్సుల్లో 74 శాతమున్న ఐదు రకాల బస్సులైన పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్ ప్రెస్,సిటీ ఆర్డినరీ,మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలు ఉచితంగా రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడి వరకైనా ప్రయాణం సాగించవచ్చునన్నారు.ప్రభుత్వ గుర్తింపు పొందిన ఆధార్,ఓటర్, రేషన్ కార్డులను చూపిస్తే చాలు ఉచితంగా ప్రయాణించవచ్చునని తెలిపారు. ఆర్టీసీలో మొత్తం 11,449 బస్సులు ఉండగా 8,458 బస్సుల్లో ఉచిత ప్రయాణానికి అనుమతిస్తోందన్నారు. ఇందుకోసం ప్రభుత్వంపై ప్రతి నెలా రూ.162 కోట్ల చొప్పున ఏడాదికి రూ.1,942కోట్ల రూపాయల భారం పడుతుంది.ఈ ప్రయాణ ఖర్చు మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించి ఏపీఎస్‌ఆర్టీసీకి చెల్లిస్తుందన్నారు. మహిళా సంక్షేమానికి పెద్దపీట వేసి సూపర్ సిక్స్ పథకాలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టారని అధి కారంలోకి వచ్చిన ఏడాదిలోపే సూపర్ సిక్స్ పథకాలు అమలు చేశారని పేర్కొన్నారు.

- స్త్రీ నిధి రుణాలను రూ.3.50 లక్షల నుంచి రూ.5 లక్షలకు,వడ్డీ రాయితీని రూ.3లక్షల నుంచి రూ.10 లక్షల వరకు పెంచారన్నారు.మహిళా పారిశ్రామిక వేత్తలను తీర్చిద్దడమే లక్ష్యంగా ఎంఎస్ఎంఈ పార్కులను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు.గతంలో ఎన్నడు లేని విధంగా అంగన్వాడీ కార్యకర్తలకు ప్రతి నెలా ఒకటో తేదీనే జీతాలు అందజేస్తోందన్నారు.సమైక్య మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీల ద్వారా రూ.3 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు రుణాలు అందజేస్తోందనీ అందులో రూ.10 లక్షల వరకు వడ్డీ రాయితీ కల్పిస్తుందన్నారు.మహిళా సాధికారతకకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తూనే బాలికల విద్యకు అత్యధిక నిధులు కేటాయించి ప్రాధాన్యత ఇస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జరుగుల సంధ్య,జయమ్మ,మహిళా అధ్యక్షులు బత్తుల కృష్ణవేణి,ఉప్పుటూరు రమాదేవి,కర్రీ నాగేంద్రమ్మ, శారద,వనజ,పద్మావతి,రావిపాటి సంధ్య,జంపని రాధా,శాంతి,మాధవి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.తొలుత రూ.11.25 కోట్ల డ్వాక్రా రుణాలను మహిళా సంఘాలకు అందజేశారు.

రైతులకు సరిపడా ఎరువులు అందించాలి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - వేమూరు : ఖరీఫ్ సాగులో రైతు లందరికీ సరిపడా ఎరువులు అందించే విషయంలో అధి కారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు తెలియజేశారు.శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం రోశయ్య మీటింగ్ హాల్లో వ్యవ సాయ శాఖ అధికారులు, పిఎసిఎస్ అధ్యక్షులతో ఎరు వుల పంపిణీపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనందబాబు మాట్లాడుతూ నియో జకవర్గంలో 90 వేల ఎకరాలకుపైగా ఖరీఫ్ లో వరి సాగు చేయడం జరిగిందన్నారు.అందుకు సరిపడా ఎరువులు అందించే విషయంలో అధికారులు సమన్వయంతో పని చేసి ప్రతి రైతుకు ముఖ్యంగా కౌలు రైతులకు ఎరువులు సమృ ద్ధిగా అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎరువులు అందని గ్రామాలకు రైతు సేవా కేంద్రాల ద్వారా ఎరువులు పంపిణీ చేయాలని సూచించారు.ఈ సందర్భంగా అధికారులను ఎరువులు పంపిణీ విషయంలో వివరాలు అడిగి తెలుసుకున్నారు. అమృతలూరు మండలం వ్యవసాయ అధికారి ప్రైవేట్ షాపులకు ఎరువులు కేటాయింపు చేశారని ప్రైవేట్ షాపులు వారు అధిక రేట్లకు ఎరువుల అమ్ముతున్న ఇటు వంటి చర్యలు తీసుకోలేదని ఫిర్యాదులు రాగా దీనిపై ఎమ్మెల్యే స్పందించి వ్యవసాయ అధికారిని మందలిం చారు. ప్రైవేటు వ్యాపారులతో కుమ్మక్కై పనిచేసే అధికారు లపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

ప్రాణశక్తిని పొందడం ద్వారా రుగ్మతులను నయం చేసుకోవచ్చు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : వాతావరణం,భావద్వేగాలు,వయస్సు తారతమ్యంతో వచ్చే వ్యాధులను పకృతిలోని అపారమైన ప్రాణశక్తిని పొందడం ద్వారా రుగ్మతులను నయం చేసుకోవచ్చని ప్రాణిక్ హీలింగ్,అర్హటిక్ యోగా గ్రాండ్ మాస్టర్ చోవా కోక్ సుయ్ బాపట్ల కేంద్రం నిర్వాహకులు చంద్రపాటి రామనారాయణ పేర్కొన్నారు.ప్రాణిక్ హీలింగ్,అర్హటిక్ యోగా గ్రాండ్ మాస్టర్ చోవా కోక్ సుయ్ జయంతి ఉత్సవాల్లో భాగంగా శనివారం కొండుబొట్ల వారిపాలెం ఎస్టీ కాలనీలో 100 మంది మహిళలకు చీరలు, దుప్పట్లు, టవల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పకృతిలోని ప్రాణశక్తే వ్యాధి నిరోధక శక్తి కీలకమని గ్రాండ్ మాస్టర్ చోవా కోక్ సుయ్ నమ్మిన సిద్ధాంతంతో హీలింగ్ పవర్ సాధించారన్నారు.ప్రతి ఒక్క మనిషి ఆరోగ్యంగా జీవించడానికి రోజువారి దినచర్య క్రమశిక్షణతో ఉండాలన్నారు.గురువు రవిశంకర్ ఆధ్వర్యంలో మరిన్ని కార్యక్రమాలను నిర్వహించనున్నామన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాపట్ల రవి కుమార్, కార్యక్రమం సహాయకులు జె.విశ్వనాథ్,జగదీష్,బాలాజీ,ఉప్పిరెట్ల శ్రీను, కంకణాల రాంబాబు, కాలనీ అధ్యక్షులు చెంచయ్య పాల్గొన్నారు.

ఆనందోత్సహాలతో గణేష్ నిమజ్జనం

విశాలాంధ్ర-సిఎస్‌పురం : మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో యువత ఉత్సాహంతో, మహిళలు పూజలు కాయ కర్పూర సమర్పణ, డీజేలతో బాణా సంచాల మధ్య ఆనందోత్సాహాలతో వినాయక నిమజ్జన కార్యక్రమంను వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు యువకులు ఉత్సాహంతో గణపతివప్పా మోరియా అంటూ వినాయక నిమజ్జనం అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగింది మూడు రోజులపాటు విశేష పూజలు అందుకున్న విఘ్నేశ్వ రుడిని నిమజ్జనం చేశారు ఈ సందర్భంగా రంగులు చల్లుకుంటూ డప్పు మోతలతో బాణాసంచా పేలుళ్లతో డీజే శబ్దాలతో ఊరేగింపుగా ప్రత్యేక సందడిగా సాగింది. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ విఘ్నేశ్వరుడి సేవలో పాల్గొనడం సంతోషంగా ఉందని, ఆ గణనాథుని ఆశీస్సులు ప్రజలందరికీ సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని వేడుకున్నట్లు తెలిపారు.